

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | శుక్రవారం 18-09-2026 | సంపుటి - 31 | సంచిక - 116 | రూ : 4 | పేజీలు: 8


# తెలంగాణ నేలది ధిక్కార స్వరం

**వారణాసిలో కాశీ విశ్వనాథుని దర్శించుకున్న సీఎం చంద్రబాబు**

- అన్యాయాన్ని ఎదిరించడం ఈ గడ్డ స్వభావం
- భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసమే కమ్యూనిస్టుల సాయుధ పోరాటం
- సెప్టెంబర్ 17 ప్రజాస్వామిక పాలనకు మార్గం వేసిన రోజు
- రైతులకు భరోసా ఉండాలి... మహిళలు ఆర్థికంగా ఎదగాలి
- ప్రతి పేదబిడ్డకూ విద్య, వైద్యం అందించడమే లక్ష్యం
- ప్రతి ప్రాంతానికీ అభివృద్ధి చేరాలనే లక్ష్యంతో పాలన : ప్రజాపాలన దినోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి

2లో



### కేసీఆర్, రేవంత్‌రెడ్డి ఆస్తులపై
# సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధం

- ముఖ్యమంత్రికి దమ్ముంటే ఈ సవాల్‌ను స్వీకరించాలి
- అసత్యాలతో అసెంబ్లీ పవిత్రతను దెబ్బతీస్తున్న సీఎం
- మాపై సస్పెన్షన్ ఎత్తేసి నెలరోజులు సభ జరపాలి : జాతీయ సమైక్యతా దినోత్సవంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్ : బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ పుట్టిన నాటి నుంచి నేటి వరకు, సీఎం రేవంత్ రెడ్డి పుట్టినప్పటి నుంచి ఇప్పటివరకు ఇరు తరువాయి 2లో

## గణేశ్ నిమజ్జనం
## హైదరాబాద్‌లో పోలీసుల కవాతు..
## రంగంలోకి ఆర్ఏఎఫ్

2లో



# ముంబైలో ట్రంప్ తనయ సందడి

- ముంబైలో జరిగిన గణేశ్ వేడుకల్లో పాల్గొన్న ట్రంప్ కుమార్తె టిఫానీ
- పారిశ్రామికవేత్త ముఖేశ్ అంబానీ నివాసంలో జరిగిన ఉత్సవాలకు హాజరు
- భారతీయ సంప్రదాయ దుస్తుల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన టిఫానీ
- "లవ్ ఇండియా" క్యాప్షన్‌తో సోషల్ మీడియాలో ఫొటోలు షేర్
- ట్రంప్ రెండో భార్య మార్లా మాపుల్స్ కుమార్తె టిఫానీ



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుమార్తె టిఫనీ అరియానా ట్రంప్, ముంబైలో నిర్వహించిన గణేశ్ చతుర్థి వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ప్రముఖ పారిశ్రామికవేత్త ముఖేశ్ అంబానీ నివాసంలో జరిగిన ఈ ఉత్సవాలకు ఆమె హాజరై సందడి చేశారు. ముఖ్యంగా ఈ వేడుకల్లో టిఫనీ భారతీయ సంప్రదాయ వస్త్రధారణలో మెరిసి అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ కార్యక్రమం అనంతరం టిఫనీ తన సోషల్ మీడియా ఖాతా ద్వారా వేడుకలకు సంబంధించిన ఫొటోలను పంచుకున్నారు. ఆ ఫొటోలకు 'లవ్ ఇండియా' అనే క్యాప్షన్‌ను జత చేయడం విశేషం. ప్రస్తుతం ఆమె షేర్ చేసిన ఈ పోస్ట్ సామాజిక తరువాయి 2లో



## 33 గంటల జర్నీ..
# ప్రయాణికులకు ఉచిత భోజనం

- సచ్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణి కులకు ఉచిత భోజనం
- 2,000 కిలోమీటర్లకు పైగా సాగే రైలు ప్రయాణం
- న్యూఢిల్లీ సహా పలు స్టేషన్లలో లంగర్ ఏర్పాటు
- అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం అందజేత
- అన్ని తరగతుల ప్రయాణికులకు ఒకే భోజనం
- దాతలు, స్వచ్ఛంద కార్యకర్తల సహకారంతో సేవ

రైలు ప్రయాణం అంటే చాలామందికి ముందుగా గుర్తొచ్చేది స్టేషన్లలో దొరికే ఆహారం, ఇంటి నుంచి తెచ్చుకున్న భోజనం, రైల్లో అమ్మే మీల్స్. కానీ ఓ రైలులో మాత్రం ప్రయాణికులకు ఉచితంగా భోజనం అందుతుంది. అది కూడా ఒక్కసారి కాదు.. దాదాపు 33 గంటల సుదీర్ఘ ప్రయాణంలో తరువాయి 2లో

### జేఈఈ మెయిన్-2027
# షెడ్యూల్ ఖరారు

- వచ్చే ఏడాది రెండు సెషన్లలో పరీక్షల నిర్వహణ
- జనవరి 22 నుంచి తొలి విడత పరీక్షలు
- ఏప్రిల్ లో సెకండ్ సెషన్ పరీక్షలు
- అక్టోబర్ 2026లో ప్రారంభం కానున్న రిజిస్ట్రేషన్లు
- యూజీసీ నెట్, క్యూయెట్ పీజీ తేదీలు కూడా ఖరారు

2లో






2లో

## మెడికల్ షాపుల్లో
# సీసీ కెమెరాలు మస్ట్: కేంద్రం

- ప్రిస్క్రిప్షన్ మందుల విక్రయాలపై సీసీటీవీ నిఘాకు కేంద్రం ప్రతిపాదన
- రికార్డులు కనీసం మూడు నెలలు భద్రపరచాలని సూచన
- హోల్‌సేల్ వ్యాపారులకు మాత్రం మినహాయింపునిచ్చేలా ముసాయిదా
- షెడ్యూల్ హెచ్, హెచ్1, ఎక్స్‌కే కాకుండా ఇతర మందులకు కూడా
- ఓవర్ ద కౌంటర్‌లో అక్రమ విక్రయాలను అరికట్టడమే లక్ష్యం

## రికార్డు వృద్ధి..
## భారత్‌పై గ్లోబల్ నమ్మకం

- సెమీకాన్ ఇండియా 2026ను ప్రారంభించిన ప్రధాని మోదీ
- భారత్ ఆర్థిక వృద్ధి, ప్రపంచ విశ్వాసానికి సెమీకండక్టర్ల రంగం నిదర్శనమని వ్యాఖ్య
- ప్రపంచమంతా భారత చిప్స్ వైపు చూసే రోజు వస్తుంది... ఆత్మనిర్భర భారత నిర్మాణం: మోదీ
- సెమీకాన్ 2.0 కింద 200 చిప్-డిజైన్ స్టార్టప్‌లకు మద్దతిస్తామని వెల్లడి
- నాలుగేళ్లలోనే 70,000 మంది డిజైన్ ఇంజనీర్లకు శిక్షణ ఇచ్చామన్న అశ్విని వైష్ణవ్

2లో



## ప్రధాని మోదీకి చంద్రబాబు, లోకేశ్
# జన్మదిన శుభాకాంక్షలు



- మోదీ 25 ఏళ్ల ప్రజాసేవ చరిత్రాత్మకమని కొనియాడిన టీడీపీ అధినేత
- ప్రధాని స్ఫూర్తిదాయక ప్రస్థానాన్ని ప్రశంసించిన నారా లోకేశ్
- దేశాభివృద్ధికి మోదీ నాయకత్వం కొత్త ఊపునిచ్చిందని వ్యాఖ్య
- వారణాసిలో ప్రధాని పుట్టినరోజు వేడుకల్లో పాల్గొననున్న చంద్రబాబు

2లో

# 33 గంటల జర్నీ.. ప్రయాణికులకు ఉచిత భోజనం

రైలు ప్రయాణం అంటే చాలామందికి ముందుగా గుర్తొచ్చేది స్టేషన్లలో దొరికే ఆహారం, ఇంటి నుంచి తెచ్చుకున్న భోజనం, రైల్లో అమ్మే మీల్స్. కానీ ఓ రైలులో మాత్రం ప్రయాణికులకు ఉచితంగా భోజనం అందుతుంది. అది కూడా ఒక్కసారి కాదు.. దాదాపు 33 గంటల సుదీర్ఘ ప్రయాణంలో పలుసార్లు ఉచిత భోజనం అందుతుంది. అదే మహారాష్ట్రలోని నాందేడ్ నుంచి పంజాబ్‌లోని అమృత్‌సర్‌కు నడిచే సచ్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్. ఈ ఉచిత భోజన సర్వీస్ భారతీయ రైల్వే, లేదా ఐఆర్‌సీటీసీ ఇస్తున్న సదుపాయం కాదు. సిక్కుల రెండు పవిత్ర క్షేత్రాలను కలిపే ఈ రైలు ప్రయాణంలో దశాబ్దాలుగా 'లంగర్' అందించే సంప్రదాయం కొనసాగుతోంది. నాందేడ్‌లో తఖ్త్ సచ్‌ఖండ్ శ్రీ హజూర్ సాహిబ్ ఉంది. అమృత్‌సర్‌లో స్వర్ణ దేవాలయంగా పేరొందిన హర్మందిర్ సాహిబ్ ఉంది. ఈ రెండు పుణ్యక్షేత్రాలకు వెళ్లే భక్తులకు సచ్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్ కీలక రవాణా మార్గంగా ఉంది.

**దశాబ్దాలుగా కొనసాగుతున్న సంప్రదాయం**

తఖ్త్ సచ్‌ఖండ్ శ్రీ హజూర్ సాహిబ్ అధికారిక వెబ్‌సైట్, టైమ్స్ ఆఫ్ ఇండియా కథనాల ప్రకారం.. ఈ రైలులో ప్రయాణికులకు ఉచిత లంగర్ అందించే సంప్రదాయం ఎన్నో ఏళ్లుగా కొనసాగుతోంది. రైల్వేలో ఎన్నో మార్పులు వచ్చినా ఈ సేవ మాత్రం ఆగలేదు. సేవాభావం, దాతృత్వం, అందరికీ సమానంగా భోజనం అందించాలనే సిక్కు సంప్రదాయాన్ని ఇది ప్రతిబింబిస్తోంది.

**2,000 కిలోమీటర్ల ప్రయాణంలో..**

సచ్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్ 2,000 కిలోమీటర్లకు పైగా ప్రయాణిస్తుంది. దాదాపు 39 స్టేషన్లలో ఆగుతుంది. సుమారు 33 గంటల ఈ ప్రయాణంలో న్యూఢిల్లీ, భోపాల్, పర్భణి, జాల్నా, ఔరంగాబాద్ వంటి ప్రధాన స్టేషన్ల వద్ద లంగర్ ఏర్పాటు చేస్తారు. ప్రయాణికులకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం అందిస్తారు.

**అందరికీ ఒకే భోజనం**

లంగర్ అంటే సామూహిక వంటశాల. ఇందులో కులం, మతం, ఆర్థిక స్థాయి, సామాజిక హోదాతో సంబంధం లేకుండా అందరికీ భోజనం పెడతారు. సచ్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్‌లోనూ ఇదే విధానం కనిపిస్తుంది. జనరల్ కోచ్‌లో ప్రయాణించే వారైనా, ఏసీ బోగీల్లో ఉన్నవారైనా ఒకే భోజనం అందుకుంటారు.

**సాధారణమైనా కడుపు నింపేలా..**

లంగర్‌లో సాధారణంగా పప్పు, శనగలతో చేసిన కూర, వేడి కిచిడీ, ఆలుగడ్డ కూర, కాలీఫ్లవర్ వంటి కూరగాయల వంటకాలు ఉంటాయి. ప్రయాణికులు తమ ప్లేట్లు లేదా డబ్బాలు తెచ్చుకుని భోజనం తీసుకుంటారు. దీంతో వ్యర్థాలు తగ్గడంతో పాటు పరిశుభ్రతకు కూడా ప్రాధాన్యం లభిస్తుంది. ఈ సేవకు వివిధ గురుద్వారాలకు చెందిన దాతలు, స్వచ్ఛంద కార్యకర్తలు సహకరిస్తారు. ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా ఇతరులకు సేవ చేయాలనే 'సేవా' భావన ఇందులో కనిపిస్తుంది. అందుకే సచ్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్ ప్రయాణం చాలామందికి ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వెళ్లే ప్రయాణం మాత్రమే కాదు. భక్తి, సేవ, సమానత్వాన్ని అనుభవించే ప్రత్యేక అనుభవంగా మారుతోంది.

## ముంబైలో ట్రంప్ తనయ సందడి

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుమార్తె టిఫనీ అరియానా ట్రంప్, ముంబైలో నిర్వహించిన గణేశ్ చతుర్థి వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ప్రముఖ పారిశ్రామికవేత్త ముఖేశ్ అంబానీ నివాసంలో జరిగిన ఈ ఉత్సవాలకు ఆమె హాజరై సందడి చేశారు. ముఖ్యంగా ఈ వేడుకల్లో టిఫనీ భారతీయ సంప్రదాయ వస్త్రధారణలో మెరిసి అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ కార్యక్రమం అనంతరం టిఫనీ తన సోషల్ మీడియా ఖాతా ద్వారా వేడుకలకు సంబంధించిన ఫొటోలను పంచుకున్నారు. ఆ ఫొటోలకు 'లవ్ ఇండియా' అనే క్యాప్షన్‌ను జత చేయడం విశేషం. ప్రస్తుతం ఆమె షేర్ చేసిన ఈ పోస్ట్ సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. టిఫనీ ట్రంప్, డొనాల్డ్ ట్రంప్ రెండో భార్య మార్లా మాపుల్స్ కుమార్తె. గతంలోనూ పలువురు అంతర్జాతీయ ప్రముఖులు అంబానీ కుటుంబం నిర్వహించే వేడుకలకు హాజరైన సంగతి తెలిసిందే. తాజాగా ఆ జాబితాలో టిఫనీ కూడా చేరారు.

## జేఈఈ మెయిన్-2027 షెడ్యూల్ ఖరారు

దేశవ్యాప్తంగా ఉన్న ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్రవేశాల నిమిత్తం నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జేఈఈ) మెయిన్ 2027 షెడ్యూల్‌ను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) విడుదల చేసింది. విద్యార్థుల సౌలభ్యం కోసం పరీక్షల తేదీలను ముందుస్తుగానే ప్రకటించింది. వచ్చే ఏడాది కూడా ఈ పరీక్షలను రెండు విడతల్లో నిర్వహించనున్నట్లు ఎన్‌టీఏ స్పష్టం చేసింది. జేఈఈ మెయిన్ 2027 మొదటి విడత పరీక్షలు జనవరి 22, 23, 24, 28, 29, 30 తేదీల్లో జరగనున్నాయి. ఏప్రిల్ నెలలో నిర్వహించే రెండో విడత పరీక్షా తేదీలను ఎన్‌టీఏ ఇంకా ప్రకటించాల్సి ఉంది. ఈ పరీక్షలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియ 2026 అక్టోబర్ నెలలో ప్రారంభమయ్యే అవకాశం ఉందని సమాచారం. జేఈఈ మెయిన్‌తో పాటు మరికొన్ని కీలక పరీక్షల తేదీలను కూడా ఎన్‌టీఏ వెల్లడించింది. దీని ప్రకారం, యూజీసీ నెట్ (UGC NET) పరీక్షను 2026 డిసెంబర్ 14 నుంచి 19వ తేదీ వరకు నిర్వహించనున్నారు. అలాగే, కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్ (CUETPG) 2027 పరీక్షలను మార్చి 1 నుంచి 5, 8, 12 నుంచి 20, 24, 25 తేదీల్లో జరపనున్నట్లు తెలిపింది. పరీక్షల తేదీలను ముందుగానే ప్రకటించడం వల్ల విద్యార్థులు తమ సన్నద్ధతను మరింత ప్రణాళికాబద్ధంగా కొనసాగించేందుకు వీలవుతుంది.

## రికార్డు వృద్ధి.. భారత్‌పై గ్లోబల్ నమ్మకం: పీఎం మోదీ

ప్రపంచవ్యాప్తంగా క్లిష్ట పరిస్థితులు ఉన్నప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ బలంగా పుంజుకుంటోందని, దేశంపై అంతర్జాతీయ విశ్వాసం గణనీయంగా పెరిగిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. సెమీకండక్టర్, ఫిన్‌టెక్, లాజిస్టిక్స్ వంటి కీలక రంగాల్లో చోటుచేసుకుంటున్న అభివృద్ధి దీనికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. గురువారం సెమీకాన్ ఇండియా 2026 కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ప్రధాని ప్రసంగించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. "ప్రపంచం గడ్డు కాలాన్ని ఎదుర్కొంటున్నప్పటికీ, ఇటీవలి త్రైమాసికంలో భారత్ 7.8 శాతం ఆర్థిక వృద్ధిని నమోదు చేసింది. ఇది మన ఆర్థిక వ్యవస్థ స్థితిస్థాపకతను చూపుతోంది. గడిచిన 15 రోజుల్లో జరిగిన పరిణామాలే దీనికి ఉదాహరణ" అని తెలిపారు. ముంబైలో జరిగిన గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్‌లో ఏజెంటిక్ ఏఐ, టోకెనైజేషన్, క్వాంటం టెక్నాలజీ వంటి అంశాలపై చర్చ జరిగిందని, అలాగే దేశవ్యాప్తంగా దాదాపు 3,000 కిలోమీటర్ల డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్లు కార్యకలాపాలు ప్రారంభించాయని గుర్తుచేశారు. ఈ కారిడార్లు దేశంలో సరుకు రవాణాను వేగవంతం చేసి, లాజిస్టిక్స్ రంగాన్ని మెరుగుపరచడమే కాకుండా తయారీ రంగానికి కొత్త ఊపు ఇస్తాయని వివరించారు. సెమీకండక్టర్ రంగం గురించి ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ.. "భారత చిప్ పరిశ్రమ వేగంగా పుంజుకుంటోంది. త్వరలోనే 'భారత్ చిప్స్ ప్రపంచానికి వెళ్తాయి' అన్నది వాస్తవరూపం దాల్చనుంది" అని ధీమా వ్యక్తం చేశారు. ఇటీవలే ఒక ప్రముఖ క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ భారత్‌కు సావరిన్ రేటింగ్ అప్‌గ్రేడ్ ఇవ్వడం కూడా భారత ఆర్థిక వ్యవస్థపై పెరుగుతున్న ప్రపంచ విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. భారత్ అధ్యక్షతన జరిగిన బ్రిక్స్ సదస్సులో ఏకాభిప్రాయంతో న్యూఢిల్లీ డిక్లరేషన్‌ను ఆమోదించడం కూడా అంతర్జాతీయంగా మన దేశానికి ఉన్న ఆమోదాన్ని స్పష్టం చేస్తోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ.. 'సెమీకాన్ 2.0' కార్యక్రమం ద్వారా దేశంలో సెమీకండక్టర్ల పర్యావరణ వ్యవస్థను ఆరు కీలక స్తంభాలపై నిర్మిస్తున్నామని తెలిపారు. చిప్ డిజైన్, యంత్రాలు ముడి పదార్థాలు, ఫ్యాబ్‌లు, అడ్వాన్స్‌డ్ ప్యాకేజింగ్, నైపుణ్యాభివృద్ధి ఇందులో భాగమని వివరించారు. సెమీకండక్టర్ కార్యక్రమంలో భాగంగా తొలి దశలో 105కు పైగా స్టార్టప్‌లు పాల్గొన్నాయని, వాటిలో 20 స్టార్టప్‌లు వెంచర్ క్యాపిటల్ ఫండింగ్ ద్వారా రూ.800 కోట్ల నిధులను సమీకరించాయని మంత్రి వెల్లడించారు. సెమీకాన్ 2.0 కింద కనీసం 200 చిప్‌డిజైన్ స్టార్టప్‌లు, కంపెనీలకు మద్దతు ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. పదేళ్లలో 85,000 మంది డిజైన్ ఇంజనీర్లను తయారు చేయాలని లక్ష్యం పెట్టుకోగా, కేవలం నాలుగేళ్లలోనే 70,000 మందికి శిక్షణ పూర్తి చేశామని ఆయన సగర్వంగా ప్రకటించారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 400కు పైగా యూనివర్సిటీలకు ఎలక్ట్రానిక్ డిజైన్ ఆటోమేషన్ (ఈడీఏ) టూల్స్ అందుబాటులో ఉన్నాయని మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.

## మెడికల్ షాపుల్లో సీసీ కెమెరాలు మస్ట్: కేంద్రం

డాక్టర్ల సిఫార్సుతో విక్రయించే మందులపై కేంద్రం మరింత కఠిన నిఘాకు సిద్ధమవుతోంది. మందుల దుకాణాలు, ఇతర లైసెన్స్ పొందిన రిటైల్ కేంద్రాల్లో ప్రిస్క్రిప్షన్ ఆధారంగా మందులు విక్రయించే సమయంలో సీసీ కెమెరా నిఘా తప్పనిసరి చేసే ప్రతిపాదనను కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ తీసుకొచ్చింది. సెప్టెంబర్ 8న జారీ చేసిన ముసాయిదా నోటిఫికేషన్ ప్రకారం.. రిజిస్టర్డ్ వైద్యుడు సూచించిన ఏదైనా మందును హోల్‌సేల్ విక్రయాలు మినహా ఇతర మార్గాల్లో సరఫరా చేసే సమయంలో లైసెన్స్ పొందిన ప్రాంగణంలో సీసీటీవీ వ్యవస్థ పనిచేస్తూ ఉండాలి. మందు విక్రయం జరిగిందని ధ్రువీకరించుకునేలా రికార్డింగ్ ఉండాలి. ఈ దృశ్యాలను కనీసం మూడు నెలల పాటు భద్రపరచాలని ప్రతిపాదించారు. ప్రిస్క్రిప్షన్ అవసరమైన మందులను కొన్ని చోట్ల సరైన వైద్య సూచన లేకుండానే విక్రయిస్తున్నారన్న ఆందోళనల నేపథ్యంలో ఈ ప్రతిపాదన వచ్చింది. మందుల విక్రయంలో బాధ్యతను పెంచడంతో పాటు నిబంధనలు ఉల్లంఘించిన సందర్భాల్లో అధికారులు తనిఖీ చేసేందుకు ఈ రికార్డులు ఉపయోగపడే అవకాశం ఉంది. ఈ నిబంధన షెడ్యూల్ హెచ్, హెచ్1, ఎక్స్ మందులకే పరిమితం కాదు. వైద్యుడి ప్రిస్క్రిప్షన్‌తో సరఫరా చేసే మందులన్నింటికీ వర్తించేలా ముసాయిదాలో పేర్కొన్నారు. అయితే హోల్‌సేల్ వ్యాపారులకు మాత్రం ఈ నిబంధన నుంచి మినహాయింపు ఉంటుంది. ఇటీవల దగ్గు సిరప్‌ల విక్రయాలపై నిబంధనలు కఠినతరం చేసిన నేపథ్యంలో తాజా ప్రతిపాదన ప్రాధాన్యం సంతరించుకుంది. ముఖ్యంగా పిల్లలు, పెద్దలకు ఉద్దేశించిన కొన్ని మందులు సరైన వైద్య పర్యవేక్షణ లేకుండా ఇవ్వడంపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. వయసు, ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా మందు, మోతాదు నిర్ణయించాల్సిన అవసరం ఉండటంతో ఈ అంశంపై కేంద్రం దృష్టి సారించింది. అయితే సీసీటీవీ నిబంధన ఇంకా అమల్లోకి రాలేదు. ఇది కేవలం ముసాయిదా మాత్రమే. ప్రతిపాదనపై అభ్యంతరాలు, సూచనలు స్వీకరించిన తర్వాత కేంద్రం తుది నిర్ణయం తీసుకోనుంది. గెజిట్‌లో తుది నిబంధనలు ప్రచురించినప్పుడు ప్రభుత్వం

## మోదీకి చంద్రబాబు, లోకేశ్ జన్మదిన శుభాకాంక్షలు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 76వ జన్మదినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం సోషల్ మీడియా వేదికగా వారు తమ సందేశాలను పంచుకున్నారు. "గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికై, సుదీర్ఘకాలం సేవలందిస్తున్న ప్రధానిగా మీ నాయకత్వం చరిత్రాత్మకం. గుజరాత్ ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానిగా సుమారు 25 ఏళ్ల మీ ఆదర్శప్రాయమైన ప్రజాసేవ భారత ప్రగతి ప్రస్థానానికి నూతనోత్తేజాన్ని అందించింది. 'సేవ, సంకల్ప్, సుశాసన్' అనే మీ దార్శనికత 140 కోట్ల మంది భారతీయులకు స్ఫూర్తినిస్తోంది" అని చంద్రబాబు పేర్కొన్నారు. దేశ సేవలో ప్రధాని మరిన్ని మైలురాళ్లను అధిగమించాలని, ఆయనకు శ్రీ వేంకటేశ్వరస్వామి సంపూర్ణ ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ఆకాంక్షించారు. నారా లోకేశ్ సైతం ప్రధానికి శుభాకాంక్షలు తెలుపుతూ.. "సాధారణ నేపథ్యం నుంచి ఎదిగి, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి నాయకత్వం వహిస్తున్న మీ ప్రస్థానం అత్యంత స్ఫూర్తిదాయకం. మీలోని అపారమైన శక్తి, క్రమశిక్షణ, దేశాభివృద్ధి పట్ల మీకున్న అచంచలమైన నిబద్ధత ప్రజాక్షేత్రంలో ఉన్న మా వంటి లక్షలాది మందికి ఆదర్శంగా నిలుస్తున్నాయి" అని కొనియాడారు. ఇదిలా ఉండగా, ప్రధాని మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన పార్లమెంటరీ నియోజకవర్గమైన వారణాసిలో నిర్వహించనున్న 'సేవా సంకల్ప్' వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొననున్నట్లు తెలుస్తోంది.

## కేసీఆర్, రేవంత్‌రెడ్డి ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధం

హైదరాబాద్ : బీఆర్‌ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ పుట్టిన నాటి నుంచి నేటి వరకు, సీఎం రేవంత్ రెడ్డి పుట్టినప్పటి నుంచి ఇప్పటివరకు ఇరు కుటుంబాల ఆస్తులపై హైకోర్టు లేదా సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణకు తాము సిద్ధమని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె తారక రామారావు (కేటీఆర్) స్పష్టంచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దమ్మంటే ఈ సవాల్‌ను స్వీకరించి వెంటనే సిట్టింగ్ జడ్జితో విచారణకు ముందుకు రావాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 17 - జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమకు న్యాయవ్యవస్థపై పూర్తి విశ్వాసం ఉందనీ, కేసీఆర్‌పై రేవంత్ ప్రభుత్వం ఏర్పాటు చేసే సిట్‌లు, సెట్‌లు కాకుండా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. తమ వైపు ఏ తప్పైనా బయటపడితే చట్టపరంగా ఎలాంటి శిక్షకైనా తాము సిద్ధమని ప్రకటించారు.

**కాంగ్రెస్ హామీలన్నీ బోగస్**

కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ ముమ్మాటికీ బోగస్ అని వెయ్యిరోజుల విఫల పాలన చూశాక తేలిపోయిందని కేటీఆర్ విమర్శించారు. వాటిపై నిలదీస్తామన్న భయంతోనే బీఆర్‌ఎస్‌ను సభ నుంచి సస్పెండ్ చేశారని అన్నారు. సభలో ప్రధాన ప్రతిపక్షం లేకుండా బీజేపీతో రేవంత్ రెడ్డి కుమ్మక్కై అసెంబ్లీని ఏకపక్షంగా నడిపించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. "కళ్లల్లో కళ్లు పెట్టి చూసే ధైర్యం ప్రతిపక్షానికి లేదన్న రేవంత్‌రెడ్డికి సవాల్ విసురుతున్నా. ధైర్యముంటే శాసనసభ సమావేశాలను నెల రోజులపాటు పొడిగించి, మాపై సస్పెన్షన్లను ఎత్తేయండి. కళ్లల్లో కళ్లు పెట్టి చూడటం కాదు, 420 హామీల మోసంపై ప్రజల పక్షాన కాలర్ పట్టుకుని నిలదీస్తాం అని కేటీఆర్ హెచ్చరించారు. మహిళలకు రూ.2,500, వృద్ధులకు రూ. నాలుగు వేల పింఛన్లు, రైతులకు కరెంట్, సాగునీరు, రైతుబంధు, అర్ధాంతరంగా రద్దు చేసిన రైతుబీమాపై సభాముఖంగా నిలదీస్తామని చెప్పారు.

*** ముఖ్యమంత్రి పదవికే రేవంత్‌రెడ్డి కళంకం**

చట్టసభల్లో అత్యున్నత రాజ్యాంగ పదవుల్లో ఉన్న వ్యక్తులు హుందాగా, పెద్దరికంతో మాట్లాడాలే తప్ప అసత్యాలు, అర్ధసత్యాలతో ప్రజలను, రాష్ట్రాన్ని, శాసనసభను తప్పుదోవ పట్టించడం అత్యంత బాధాకరమని కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభ పవిత్రతను దుర్వినియోగం చేశారనీ, ముఖ్యమంత్రి పదవికే తీవ్ర కళంకం తెస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## తెలంగాణ నేలది ధిక్కార స్వరం

హైదరాబాద్ : తరతరాల అణచివేత, దోపిడీ, భూస్వామ్య, పెత్తందారీ విధానాలపై ధిక్కార స్వరం వినిపించిన నేల తెలంగాణ అనీ, సమ్మక్క సారలమ్మ పోరాటం, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం వరకు ఏది చూసినా అన్యాయాన్ని ఎదిరించడమే తెలంగాణ గడ్డ స్వభావమని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చెప్పారు. అస్తిత్వం, ఆత్మగౌరవం, హక్కుల కోసం ఈ నేల ఎప్పటికప్పుడు ప్రజా చైతన్యాన్ని రగిలిస్తూనే ఉందన్నారు. తెలంగాణ చరిత్ర ప్రజలే కేంద్రంగా పాలన ఉండాలని చెబుతున్నదనీ, అదే స్ఫూర్తితో ప్రజల ఆత్మగౌరవానికి పట్టం కడుతూ, ప్రపంచంతో పోటీపడేలా ప్రజా పాలన కొనసాగిస్తున్నామని చెప్పారు. గురువారం హైదరాబాద్‌లోని పబ్లిక్ గార్డెన్‌లో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర ప్రజలనుద్దేశించి ఆయన ప్రసంగించారు. భారతదేశంలో నిజాం ప్రాంతం అంతర్భాగం కావాలన్న ఆకాంక్షతో ఆంధ్రమహాసభ, హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పోరాటాలు జరిగాయని వివరించారు. భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం ఆనాడు కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో జరిగిన పోరాటానికి రావి నారాయణరెడ్డి, భీంరెడ్డి నరసింహారెడ్డి, చిట్యాల ఐలమ్మ, ఆరుట్ల కమలాదేవి, మల్లు స్వరాజ్యం వంటి ఎందరో యోధులు నాయకత్వం వహించారని తెలిపారు. ఆపరేషన్ పోలోతో నిజాం ప్రభువు భారత ప్రభుత్వానికి లొంగిపోయారనీ, 1947 సెప్టెంబర్ 17 నిజాం రాచరిక పాలన నుంచి ప్రజాస్వామిక పాలనకు మార్గం తెరుచుకున్న చారిత్రాత్మక సందర్భమని చెప్పారు. అందుకే ప్రజా పాలన దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. సమస్యలకు పరిష్కారం చూపడం, హక్కులను కాపాడటం, ప్రభుత్వ వనరులు అందరికీ అందేలా చూడటం, ప్రతి మనిషీ ఆత్మగౌరవంతో జీవించే పరిస్థితి కల్పించడమే ప్రజా పాలన అని స్పష్టం చేశారు.

**ప్రజాప్రభుత్వం రైతు పక్షపాతి**

ప్రజా ప్రభుత్వం రైతు పక్షపాతి అనీ, రూ.20,616 కోట్లు విడుదల చేసి రుణమాఫీ ద్వారా 23.35 లక్షల రైతుల కుటుంబాలను అప్పుల ఊబి నుంచి బయపడేశామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. రైతు భరోసా కింద రూ.36 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమచేశామని గుర్తుచేశారు. రైతు సంక్షేమానికి, వ్యవసాయానికి రూ.1.72 లక్షల కోట్లు ఖర్చుచేశామని వివరించారు. భూభారతి చట్టం ద్వారా సంస్కరణలు తీసుకొచ్చామనీ, భూధార్, ఏఐ ఆధారిత భూమిత్ర సేవలు ప్రారంభించామనీ, 5.94 లక్షల మంది రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను అందజేశామని చెప్పారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా కోసం న్యాయ పోరాటం చేస్తున్నామనీ, పాలమూరు రంగారెడ్డి, సీతారామ ఎత్తిపోతలు, ఎస్‌ఎల్‌బీసీ వంటి పెండింగ్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4,18,931కి చేరిందనీ, ఇది దేశ తలసరి ఆదాయం కన్నా దాదాపు 91 శాతం అధికమని చెప్పారు.

*** ఆడబిడ్డ సగర్వంగా జీవించాలి... ఆర్థికంగా, స్వతంత్రంగా ఎదగాలి**

రాష్ట్రంలోని ప్రతి ఆడబిడ్డా ఆర్థికంగా, స్వతంత్రంగా ఎదిగి సగర్వంగా జీవించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ఆడబిడ్డలకు రూ.12,385 కోట్ల ఖర్చు ఆదా అయిందని వివరించారు. 53 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 43 లక్షల కుటుంబాలకు రూ.500 కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని తెలిపారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ ద్వారా 1.68 లక్షల మంది ఆడబిడ్డలకు రూ.4,709 కోట్ల సహాయం చేశామని చెప్పారు.

# హుస్నాబాద్ మున్సిపల్ లో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం



హుస్నాబాద్ , ప్రజాస్ఫూర్తి: తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ చైర్మన్ తో పాటు పాలకవర్గ, కోఆప్షన్ సభ్యులు, కార్యాలయ సిబ్బంది తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ జాతీయ నాయకుల చిత్రపటాలతో పాటు జాతిపిత గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం చైర్ పర్సన్ దండి లక్ష్మి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు చెన్న బోయిన అనూష, బూరుగు లత, కొంద రజిత , పిల్లి తిరుపతి , బొలిశెట్టి రాజు, సావుల మంజుల,పూదరి వరప్రసాద్,కేశవేని రమేష్,వైద్యం కిరణ్ ప్రసాద్, గాదెపాక రవీందర్. బత్తుల స్వరూప గోపగోని శోభన్ బాబు, కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ హసన్ కాత మారుపాక గ్లోరీనాతో పాటు పురపాలక సంఘ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉపకేంద్ర నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



ప్రజాస్ఫూర్తి, భైంసా : నిర్మల్ పట్టణం సోఫీనగర్ లో విద్యుత్ ఉప కేంద్ర నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులను స్థలం, విద్యుత్ ఉపకేంద్ర విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మ్యాపులను పరిశీలించి, అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.ఈ పరిశీలనలో విద్యుత్ శాఖ ఎస్ ఈ రమేష్, డిఈ నాగరాజు, తహసిల్దార్ రాజు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# దత్తాత్రేయ మందిరంలో ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు



ప్రజాస్ఫూర్తి,భైంసా : నిర్మల్ జిల్లా భైంసా మండలం దేగాం గ్రామంలో కొలువుదీరిన దత్తాత్రేయ ఆలయంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ 76వ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రజా ట్రస్ట్ చైర్మన్ భోస్లే మోహన్‌రావు పటిల్ పూజా కార్యక్రమం హారతి నిర్వహించి,అనంతరం ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటి, ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముధోల్,సుభాష్ జాదవ్గారు, డిగ్రీ కాలేజ్ డెవలప్‌మెంట్ మెంబర్ మనోజ్ పాపిన్వార్,మాజీ ఉప సర్పంచ్ ఎల్లప్ప,ముత్యం రెడ్డి,కిష్టయ్య ముదిరాజ్ ,నరేష్ వార్డ్ మెంబర్ ,ఆమెడా లింగన్న, దేగాం గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, ఆలయ అర్చకులు, కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గణనాథునికి ఎమ్మెల్యే కుంభం ప్రత్యేక పూజలు



భువనగిరి, ప్రజాస్ఫూర్తి : పట్టణంలోని ఇందిరానగర్‌లో అరుంధతి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని, అదేవిధంగా గంజ్ లోని బజరంగ్ వ్యాయామశాల వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గురువారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి,అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి-రవికుమార్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తి, మున్సిపల్ వైస్ ఛైర్పర్సన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ 23 వ వార్డు కౌన్సిలర్ బర్రె పూజిత, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, సీనియర్ నాయకులు, స్థానిక కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు




భువనగిరి, ప్రజాస్ఫూర్తి : కలెక్టరేట్ ఆవరణలో గురువారం తెలంగాణ ప్రజా పాలన రాష్ట్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మహనీయుల చిత్రపటాలకు, తెలంగాణ తల్లి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళాలు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులందరికీ నా జోహార్లు సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ఒక కీలకమైన రోజు. హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమై 78 సంవత్సరాలు పూర్తిచేసుకుని 79వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈ ప్రజాపాలన దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము అన్నారు. ప్రజల సంక్షేమం, సామాజిక న్యాయం, అభివృద్ధి మరియు ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ తెలంగాణను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం మనందరి బాధ్యత అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోంది. ప్రజల సంక్షేమం, పేదల ఆర్థిక భద్రత, రైతుల అభివృద్ధి, మహిళలు మరియు యువత సాధికారత లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు.అనంతరం విద్యార్థులు కనబర్చిన నాట్య నృత్యాలు ఎంతగానో ఆకర్షించాయి.తదుపరి పోటీ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన 28 మంది విద్యార్థులను ఘనంగా సన్మానించారు.జిల్లా వివిధ రంగాల్లో ఉత్తమ సేవలు అందించిన 8 మందిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,ఇంచార్జీ కలెక్టర్ భాస్కర్ రావు, ఎస్పీ అక్షాంక్ష యాదవ్,అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి,మున్సిపల్ చైర్మన్ శ్రీవాణి,గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ, అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ, డి.ఆర్.ఓ జయమ్మ,జెడ్పీ సీఈఓ శోభారాణి, ఆర్డీఓ కృష్ణా రెడ్డి, జె.ఏ.సి చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి,జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ పట్టణంలో ఘనంగా స్ఫూర్తి ప్రదర్శన




మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట దినోత్సవం సెప్టెంబర్ 17 సందర్భంగా, సీపీఐ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలో స్ఫూర్తి ప్రదర్శన ఘనంగా నిర్వహించారు.స్థానిక గాంధీ పార్కు నుండి మూడు కోట్ల సెంటర్ వరకు, తెలంగాణ అమరవీరుల స్తూపాన్ని ప్రదర్శిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సాయుధ పోరాట స్ఫూర్తి చిహ్నం వద్ద, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మహబూబాబాద్ తొలి ఎమ్మెల్యే తీగల సత్యనారాయణ స్తూపానికి పూలదండ వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జాతీయ జెండాను, పార్టీ జెండాను జిల్లా కార్యదర్శి బి. విజయ సారథి ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఈ. అజయ్ సారథి,నల్లు సుధాకర్ రెడ్డి, జిల్లా నాయకులు పెరుగు కుమార్, రేషపల్లి నవీన్,చింతకుంట్ల వెంకన్న, మామిళ్ల సాంబలక్ష్మి, కట్లోజు పాండురంగా చారి, వరిపెల్లి వెంకన్న, నెల్లూరి నాగేశ్వరరావు, తండ సందీప్, బైస స్వామి, బంధు మహేందర్, జంపాల వెంకన్న, నర్రా సంధ్య, శ్రావణ్, వీరవెల్లి రవి, వెలుగు శ్రవణ్, మాలోతు రవీందర్, బానోతు లింగ్య నాయక్, కేదాసు రమేష్, అజ్మీర వీరన్న, ఆబోతు అశోక్, వంకాయలపాటి చిరంజీవి, చిర్ర సత్యనారాయణ, తూటి వెంకటరెడ్డి, చిర్ర వెంకన్న, అమరవీరుల కుటుంబ సభ్యులు మాసబత్తిని వెంకట మల్లు, సింగు నరసయ్య, ధర్మారపు లాలయ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద ఆర్యవైశ్య కుటుంబానికి ఆర్థిక సహాయం



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: వర్ధమాను కోటకు చెందిన గుండా ప్రేమ్ చంద్ కుమారుడు సాయిరాం హైదరాబాదులో బీటెక్ చదువుతున్నాడు. అయితే వారి ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడం వలన హాస్టల్ ఫీజు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారు. గుండా ప్రేమ్ చంద్ సూర్యాపేట పట్టణ ఆర్య సంఘ అధ్యక్షులు బెలిదె శ్రీనివాసులు ని సంప్రదించి తన కుటుంబాన్ని ఆదుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బెలిదె శ్రీనివాసులు పట్టణంలోని ఆర్యవైశ్యులకు సమాచారం అందించి వారి నుండి విరాళాలు సేకరించారు. గురువారం మధ్యాహ్నం గుండా ప్రేమ్ చంద్ కు రూ.18000/ నగదును అందజేశారు. ఈ సందర్భంగా బెలిదె శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రేమ్ చంద్ కుటుంబ పరిస్థితి చూసి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహాయం చేసిన ఆర్యవైశ్య మిత్రులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి పరిస్థితిలో ఉన్న వారికి సహాయం చేయడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో విరాళాలు ఇచ్చిన దాతలు బెలిదె శ్రీనివాసులు, బిక్కుమల్ల కృష్ణ, వుప్పల శ్రవణ్ కుమార్,వుప్పల సత్యనారాయణ, తప్పి గాంధి, దోగుపర్తి ప్రవీణ్, బెలిదె అంజయ్య, కందగట్ల రామకృష్ణ, సుమన్ వెంకన్న, సోమా ప్రవీణ్, రాచకొండ శ్రీనివాస్, గుడిపాటి రమేష్, కంది బండ శ్రీనివాస్, సోమారాజు దేవి కిరాణం,పొలిశెట్టి రమణ, నరేంద్రుణి హరీష్, అయ్యప్ప విజయ్,చల్లా అశ్వణి, అడ్డగూరి రవిందర్, నాగబండి లక్ష్మికాంత్,బెజగం ఫణి, చల్లా ప్రసాద్, వారితో పాటు ఆర్యవైశ్య నాయకులు వుప్పలంచు కృష్ణ, నవిలిపురి నరేందర్, చందా రాజశేఖర్ లు పాల్గొన్నారు.

# రాజరిక వ్యవస్థ నుండి ప్రజా పాలన ఏర్పడిన రోజు



మహబూబాబాద్,ప్రజాస్ఫూర్తి :మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవం, ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్,ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ ఆదేశాల మేరకు, మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ మండల అధ్యక్షులు, కౌన్సిలర్లతో కలిసి జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా గుగులోతు జ్యోతి రమేష్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17కు తెలంగాణ చరిత్రలో ప్రత్యేక ప్రాధాన్యత ఉందన్నారు. రాచరిక పాలన నుంచి ప్రజా పాలన వైపు తెలంగాణ పయనించిన చారిత్రక రోజు ఇదని, వెట్టిచాకిరి,దోపిడీ, పెత్తందారీ వ్యవస్థలకు వ్యతిరేకంగా ప్రజలు సాగించిన పోరాటాలు చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సురేష్ నాయక్, కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, బొల్లు రాజు, ఖలీల్, దిలీప్, ప్రవీణ్, చరణ్, శివకుమార్, భాస్కర్, సరిత, అరుణ జ్ఞానేశ్వర్, శ్రీనివాస్, గోపినాథ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు హరి నాయక్,ఎడ్ల రమేష్, హరి సింగ్, ఎన్ఎస్యూఐ అధ్యక్షులు బెల్లం చంటి, కాజా పాషా తదితర నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# గిరిజన ఆదివాసీల అభ్యున్నతికి కేసీఆర్ కృషి చిరస్మరణీయం



ప్రజాస్ఫూర్తి , షాద్నగర్: మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పిలుపుమేరకు ఎస్టీ రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ సాధకుడు కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ షాద్‌నగర్ నియోజకవర్గంలోని వివిధ తండాల్లో పాలాభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, గిరిజనులకు ఎస్టీ రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచడంతో పాటు గిరిజన, ఆదివాసీల అభ్యున్నతికి అనేక కార్యక్రమాలు చేపట్టినందుకు గిరిజన సమాజం తరపున కృతజ్ఞతలు తెలిపారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన చర్యలను ఈ సందర్భంగా వారు గుర్తుచేసుకున్నారు. గిరిజనుల హక్కులు, సంక్షేమం, అభ్యున్నతికి చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.

# ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం భరోసా

*** కుటుంబానికి రూ.2 లక్షల ఆర్థిక సాయం**



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి: సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని తాళ్లమల్లపురం గ్రామానికి చెందిన అనంత్ సైదులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సైదులు ముందు చూపుతో బ్యాంక్ ఆఫ్ బరోడా, కీతవారిగూడెం శాఖలో ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం లో రూ.436 ప్రీమియంతో బీమా పాలసీ తీసుకున్నారు.సైదులు మృతి అనంతరం పాలసీకి నామినీగా ఉన్న ఆయన భార్య అనంతు శైలజకు బీమా క్లెయిమ్ కింద రూ.2 లక్షల బీమా చెక్కునుసూర్యాపేట జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకట నాగ ప్రసాద్, బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ భార్గవ వర్మ సంయుక్తంగా గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, హుజూర్‌నగర్ కౌన్సిలర్లు గోపి, శ్రవణ్ కుమార్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం




కౌడిపల్లి (ప్రజాస్ఫూర్తి):కౌడిపల్లి మండల కేంద్రంతో పాటు లింగంపల్లి బీట్ల తండాలో, షరి తండా, బతుకమ్మ తండా లలో మాజీ సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు సారా రామ గౌడ్ మాట్లాడుతూ తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయడంతో పాటు రిజర్వేషన్లను 6 నుంచి 10 శాతానికి పెంచినందుకు కృతజ్ఞతగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తాండ మరియు గ్రామ పెద్దలు తో పాటు మైపాల్ రెడ్డి, నవీన్ కుమార్ డాక్య నాయక్, రమేష్, కిషన్, రాజు నాయకులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ భగవానుడి సేవలు స్ఫూర్తిదాయకం

*** తెలంగాణ రాష్ట్ర శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**



భువనగిరి, ప్రజాస్ఫూర్తి: భగవాన్ విరాట్ విశ్వకర్మ జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో గురువావారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,ఇంచార్జి జిల్లా కలెక్టర్ భాస్కర్ రావు, ఎస్పీ అక్షాంష్ యాదవ్,రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి, మున్సిపల్ చైర్మన్ శ్రీవాణి , గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ తో కలసి తెలంగాణ రాష్ట్ర శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి రాష్ట్ర విరాట్ విశ్వకర్మ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన గావించి, పూలమాలలు సమర్పించి, ఘనంగా నివాళులర్పించారు.కుల సంఘాల నాయకులు,ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొని, భగవాన్ విరాట్ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ అధికారి సుబ్బారెడ్డి, విశ్వబ్రాహ్మణ కుల నాయకులు, సంఘ నాయకులు, ప్రజా ప్రతి నిధులు,జిల్లా అధికారులు, సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల స్ఫూర్తితో హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తాం

గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి:ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావిస్తూ, రైతాంగం, వ్యవసాయ కూలీలు, పేదల హక్కుల కోసం నిరంతరం ప్రజా ఉద్యమాలకు అండగా నిలుస్తున్న మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి నాయకత్వంలో గరిడేపల్లి మండలంలోని పొనుగోడు, వెలిదండ గ్రామాల్లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల వారోత్సవాలు నిర్వహించారు. అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.ప్రజల మధ్యే నాయకత్వం.. ప్రజల కోసమే పోరాటం జూలకంటి రంగారెడ్డి రాజకీయ ప్రస్థానంలో ప్రజా సమస్యలు, ప్రజా ఉద్యమాలకు ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నారని కార్యక్రమంలో నాయకులు పేర్కొన్నారు.

# రవీందర్ యాదవ్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలి

*** రంగారెడ్డి జిల్లా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్**

ప్రజాస్ఫూర్తి , షాద్నగర్ : షాద్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ జన్మదినం సందర్భంగా షాద్‌నగర్ బైపాస్‌లోని ఎఫ్సీఎన్ వృద్ధాశ్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈట గణేష్ మాట్లాడుతూ.. రవీందర్ యాదవ్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి, ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు,



అభిమానులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు ఎం. ఎస్. నటరాజన్, లక్ష్మణ్ నాయక్, సర్పంచ్ గీత వీరేశం, కౌన్సిలర్లు శారద శేఖర్, మహమ్మద్ ఎజాజ్ (అడ్డు), పిన్నమోని గోపాల్, మాజీ కౌన్సిలర్లు జూపల్లి శంకర్, నంద కిషోర్, చిన్న యాదగిరి, మాజీ సర్పంచులు శ్రీనివాస్ యాదవ్, నరసింహా, గానం రమేష్, మాజీ ఎంపీటీసీలు శ్రీశైలం, ధార సురేష్, నాయకులు నక్కల వెంకటేష్, రవి యాదవ్, లంకాల రాఘవేందర్ రెడ్డి, బేగ్, పాపయ్య యాదవ్, చంద్రా రెడ్డి, రాఘవేందర్, భువనేశ్వర్ రెడ్డి, భిక్షపతి, గుండు అశోక్, కొండ మల్లేష్, చెర్క శివ, పవన్ సింగ్, మంగ శ్రీశైలం, సంతోష్‌నాయక్, మల్లేష్, మణి, శేఖర్, మెహరాజ్, నరేందర్ రెడ్డి, స్వామి, బాలరాజు, రాజు, గణేష్, పాష తదితరులు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ శాఖ కార్యాలయం లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం వేడుకలు



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: సూర్యాపేట పట్టణంలోని ఇరిగేషన్ శాఖ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డి ఇ రవి కిషన్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఎందరో అమరవీరులు త్యాగాల ఫలితంగానే మనకు తెలంగాణ లభించిందని అన్నారు. రాజరిక పాలనకు వ్యతిరేకంగా భారత ప్రభుత్వం సైన్యాన్ని పంపి తెలంగాణకు విముక్తిని కలిగించిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం సూపరిండెంట్ ప్రకాష్, డిఈ కిరణ్ కుమార్, బాలు నాయక్ , ప్రసాద్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## రామాంజనేయ కాలనీలో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం



ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం : చుంచుపల్లి మండలం రామాంజనేయ కాలనీ గ్రామపంచాయతీ కార్యాలయంలో రాష్ట్ర ప్రజా పరిపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జాతీయ జెండాను గ్రామ ఉప సర్పంచ్ కోడూరి నాగేష్ , పాలకమండలి సమక్షంలో జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ కోడూరి నాగేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల పోరాట చరిత్రను, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను నేటి తరం తెలుసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అంటూ , సెప్టెంబర్ 17 విశిష్టతను వివరించారు . అనంతరం స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా ప్రజలను చైతన్యపరిచేందుకు వీధులలో భారీ ర్యాలీ నిర్వహించారు . ఈ కార్యక్రమంలో వివిధ వార్డ్ మెంబర్స్ , పంచాయతీ కార్యదర్శి రమేష్, బిల్ కలెక్టర్లు , గ్రామ పెద్దలు , పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



ప్రజాస్ఫూర్తి, భైంసా : కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గురువారం విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో డిఆర్ఓ రాథోడ్ రమేష్, అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.ఈ జయంతి వేడుకలలో డిప్యూటీ కలెక్టర్ రాకేష్, బిసి, ఎస్సీ సంక్షేమ అధికారులు శ్రీనివాస్, దయానంద్, ఇతర అధికారులు, వివిధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ జయంతి స్ఫూర్తితో శ్రమజీవుల అభ్యున్నతికి కృషి

*** ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**



భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి) : విశ్వకర్మ జయంతి స్ఫూర్తితో శ్రమజీవులు, సంప్రదాయ వృత్తిదారుల అభ్యున్నతికి కృషి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఐడీఓసీలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విశ్వకర్మ జయంతి వేడుకల్లో కలెక్టర్ రాహుల్‌శర్మ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ చైర్మన్ నిరంజన్‌తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో విశ్వకర్మకు విశిష్ట స్థానం ఉందన్నారు. సృష్టి నిర్మాణానికి ప్రతీకగా భావించే విశ్వకర్మ భగవానుడు శిల్పకళ, వృత్తి నైపుణ్యాలకు ఆదర్శమని పేర్కొన్నారు. వడ్రంగులు, కమ్మర్లు, కంసాలీలు, శిల్పకారులు, ఇతర సంప్రదాయ వృత్తిదారులు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాశ్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబుగౌడ్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్యగౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ వృత్తి సంఘాల ప్రతినిధులు, విశ్వకర్మ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: భారతదేశ కీర్తి పతాకాన్ని ప్రపంచవ్యాప్తంగా అగ్రస్థానంలో నిలిపిన యుగపురుషుడు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను సూర్యాపేట నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో అత్యంత వైభవంగా ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. బిజెపి సీనియర్ నాయకులు, మాజీ శాసనసభ్యులు సంకినేని వెంకటేశ్వరరావు సమక్షంలో, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల మధ్య ప్రధాని మోడీ జన్మదిన కేక్‌ను కట్ చేశారు. ప్రధాని మోడీ ఆయురారోగ్యాలతో నూరేళ్లు వర్ధిల్లాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్ , చల్లమల్ల నరసింహ,ఎండి అబిద్ , సలిగంటి వీరేందర్, అలుగుబెల్లి సైదిరెడ్డి , తాళ్లపల్లి మధు , మాధవరపు అనిల్ , పేర్వాల లక్ష్మణ్ రావు , బండపల్లి




శ్రీనివాస్, యార్లగడ్డ రామారావు, ఎలుగూరి రామ్మూర్తి , సిరిపంగి ప్రసాద్ , రాపోలు ఉపేందర్ ,బూర లక్ష్మణ్ గౌడ్ , ఎదుల గోపి యాదవ్ , బొల్లం సాంబశివరావు , శీలం శ్రీనివాస్ ,ధరావత్ లక్ష్మణ్, వలపట్ల మహేష్ , మహిళా నాయకురాలు గుండు కల్పన , వీరవెల్లి ఉమా , బొల్లం నాగమణి మరియు మండలాల నాయకులు మొండి కత్తి శివాజీ , తండ అంజయ్య , గన్నోజు భరత్ ,మోదాల శ్రీనివాస్ , మామిడి వెంకన్న, ఆరూరి సురేష్, పచ్చిపాల సైదులు, లుణావత్ రవీందర్, సంగు కరుణాకర్, కడారి రాజేందర్ రెడ్డి ,పోల వెంకటేశ్వర్లు, శశిధర్ నాయుడు, నర్సింగ్ నరేష్ మరియు మోర్చాల అధ్యక్షులు , మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు

### నైజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడి
## ప్రాణాలర్పించిన వీరుల త్యాగాలు తరతరాలకి స్ఫూర్తిదాయకం

*** భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు సొల్ల క్రాంతికుమార్**

ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: నైజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలర్పించిన వీరుల త్యాగాలు తరతరాలకి స్ఫూర్తిదాయకమని మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు సొల్ల క్రాంతికుమార్ పేర్కొన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని ముస్తాబాద్ మండల భారతీయ జనతా పార్టీ శాఖ ఆధ్వర్యంలో గురువారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సొల్ల క్రాంతికుమార్ మాట్లాడుతూ, తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా నిజాం, రజాకార్ల రాక్షస పాలన నుండి విముక్తి లభించిందన్నారు. 1948 సెప్టెంబర్ 17న సర్దార్ వల్లభభాయ్



పటేల్ చేపట్టిన ఆపరేషన్ పోలో ద్వారా నిజాం, రజాకార్ల రాక్షస పాలన నుండి తెలంగాణ ప్రాంతానికి విముక్తి లభించిందని కొనియాడారు. నైజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలర్పించిన వీరుల త్యాగాలు తరతరాలకి స్ఫూర్తిదాయకమని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ సెప్టెంబర్ 17ను అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవంగా గర్వంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ మెరుగు అంజాగౌడ్, కరెడ్ల మల్లారెడ్డి, సేవా సంకల్ప్ అభియాన్ మండల కన్వీనర్ చిట్టినేని శ్రీనివాస్ రావు, కో కన్వీనర్ దీటి సత్యం, ఉపసర్పంచ్ కోల కృష్ణ, మండల ఉపాధ్యక్షులు చికోటి మహేష్, వరి వెంకటేష్, కమిటీకారి పద్మ, హరిబాబు, పప్పుల శ్రీకాంత్, వినయ్, ప్రశాంత్, చందు, యాదగిరి, ప్రణవ్ సాయి, శ్యామ్ తదితరులున్నారు.

### ప్రజల సమస్యల పరిష్కారమే
## మొదటి ప్రాధాన్యతగా పాలన సాగుతోంది

*** కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గజ్జెల రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి**

ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: ప్రజల సమస్యల పరిష్కారమే మొదటి ప్రాధాన్యతగా పాలన సాగుతోందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గజ్జెల రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి తెలిపారు. ముస్తాబాద్ మండల కేంద్రంలో గురువారం ప్రజాపాలన దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద వారు జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల కోసం ఏర్పడిన ఈ పాలనలో ప్రజా సమస్యల పరిష్కారానికే అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను



ఎప్పటికప్పుడు తెలుసుకుని, వాటి పరిష్కారానికి నాయకులు, కార్యకర్తలు ఎప్పుడూ ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెల్మల రాంరెడ్డి, మహిళా అధ్యక్షురాలు వనిత, ఉప సర్పంచ్ తాళ్ల విజయ్, మండల యూత్ అధ్యక్షులు రంజాని నరేష్, ఎనఎస్ యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిరుదొడ్డి భాను, ఎనఎస్ యూఐ జిల్లా అధ్యక్షులు దుద్దెడ భాను, సీనియర్ నాయకులు ఆరుట్ల మహేష్ రెడ్డి, దీటి నర్సింలు, లీగల్ సెల్ సారుగు రాకేష్, బండి శ్రీకాంత్, రంజాని రాజలింగం, మున్యా నాయక్, నయీమ్ నవీన్, బద్దిపడిగే మహేష్, మచ్చ కొండయ్య, తలారి నర్సయ్య, బాలేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

### కలెక్టరేట్‌లో ఘనంగా
## తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

ప్రజాస్ఫూర్తి,భైంసా: కలెక్టరేట్ ప్రాంగణంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేముల వీరేశం, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎస్పీ జానకి షర్మిళ పాల్గొన్నారు. ముందుగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన ప్రభుత్వ విప్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గేయం, జాతీయ గీతం, తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా జిల్లాలో వివిధ శాఖల ద్వారా అమలవుతున్న




అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలను విప్ వివరించారు. అనంతరం మహిళా, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో లబ్ధిదారు పుట్ట సుమన్‌కు మంజూరైన ఎలక్ట్రిక్ ట్రాలీ ఆటోను ప్రభుత్వ విప్ వేముల వీరేశం, కలెక్టర్ భవేశ్ మిశ్రా, అధికారులు కలిసి అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, డీఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, డీఆర్వో రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## త్యాగధనుల స్ఫూర్తితో ప్రజా పాలనను మరింత బలోపేతం చేద్దాం




ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయం (రెడ్ హౌస్) లో ఘనంగా జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాలు, అనేక పోరాటాల స్ఫూర్తితో రాచరిక పాలన నుంచి విముక్తి పొంది భారత యూనియన్‌లో విలీనమైన తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17కు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు.

## స్వేచ్ఛ, స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రను భావితరాలకు అందించాలి



భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి) : స్వేచ్ఛ, హక్కుల కోసం జరిగిన ప్రజా ఉద్యమాలు, పోరాటాల చరిత్రను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వరంగల్ జిల్లా మాజీ జడ్పీ చైర్‌పర్సన్, భూపాలపల్లి జిల్లా బీఆర్ఎస్ మాజీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అన్నారు. తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఆమె జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి రాష్ట్ర ప్రజలకు సమైక్యతా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గండ్ర జ్యోతి మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో చారిత్రాత్మకమైన రోజన్నారు. నిజాం పాలనలోని హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసేందుకు ప్రజలు సాగించిన పోరాటాలు, చేసిన త్యాగాలను స్మరించుకోవాలన్నారు. స్వేచ్ఛ, హక్కుల కోసం పోరాడిన అమరవీరులకు నివాళులర్పించారు.

## జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ ప్రాంగణంలో ప్రజా పాలన దినోత్సవం



భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి): తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం భూపాలపల్లి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ ప్రాంగణంలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బందితో పాటు జిల్లా ప్రజలకు ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ సంపత్‌రావు, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, డీపీఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడి సన్నిధిలో అన్నదానం



ప్రజాస్ఫూర్తి , షాద్నగర్: వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఉప్పరి గడ్డ గ్రామంలోని లాల్ సింగ్ తండాలో వినాయకుడి సన్నిధిలో సర్పంచ్ చందు నాయక్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ తిరుపతయ్య, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనతోనే తెలంగాణ అభివృద్ధి: నిరంజన్




భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి): తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం భూపాలపల్లి ఐడీఓసీ ఆవరణలో వేడుకలు నిర్వహించారు. బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆయనకు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిరంజన్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో అమరులైన వారి త్యాగాలను స్మరించుకున్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ప్రత్యేకమైన రోజని, 1948లో హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం కావడంతో ప్రజాపాలనకు మార్గం సుగమమైందని తెలిపారు. తుర్రేబాజ్ ఖాన్, చాకలి ఐలమ్మ, రావి నారాయణరెడ్డి, కాళోజీ నారాయణరావు తదితరుల పోరాటాలు, త్యాగాలు ప్రజలకు స్ఫూర్తిదాయకమన్నారు. ప్రభుత్వాల లక్ష్యం ప్రజల సంక్షేమమేనని, పేద కుటుంబాలకు ఆహారం, నాణ్యమైన విద్య, సొంత ఇల్లు అందించాల్సిన బాధ్యత ఉందన్నారు. అనంతరం స్వచ్ఛతా హీ సేవా పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాష్‌రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి, డీఆర్వో వసంతకుమారి, ఆర్డీఓ హరికృష్ణ, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్లు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## పీహెచ్ డీ పట్టభద్రుడికి నలంద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

* నలంద ఫౌండేషన్ వ్యవ్థాపకులు కపిల్ వాగ్మారే




ప్రజాస్ఫూర్తి, భైంసా : నిర్మల్ జిల్లా తానూరు మండలం జవాల (కే) గ్రామ నివాసి అయినటువంటి పవార్ విజయ్ కుమార్ కి బైంసా మండలం దేగాం గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నా.వీరికి నలంద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ వ్యవస్థాపకులు కపిల్ వాగ్మారే ముఖ్యఅతిథిగా హాజరై శాలువాతో పాటు ఫౌండేషన్ జ్ఞాపికనూ అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, ఉపసర్పంచ్ బాలేకర్ శివాజీ,వార్డ్ మెంబర్ వాగ్మారే సిద్ధోదన్,వార్డ్ మెంబర్ చోటు, పాత్రికేయ మిత్రులు కరండే గంగాధర్,సోషల్ వర్కర్ బాలేకర్ అజయ్ కుమార్,బ్రదర్స్ ఈవెంట్స్ ఆర్గనైజర్ వాగ్మారే ఆకాష్, కరండేజనార్ధన్,తదితరులు పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్రము లోని ప్రతిష్టకమైనా ఉస్మానియా విశ్వావిద్యాలయం నుండి వృక్ష శాస్త్ర విభాగం లో,ప్రొఫెసర్ పి.కమలాకర్ పరివ్యక్షణలో.పవార్ విజయ్ కుమార్ పరిశోధన పూర్తి చేశారు. హైదరాబాద్ లో ఉస్మానియా విశ్వ విద్యాలయంలో జరుగిన 85వ స్నాత్నకోత్సవంలో ముఖ్య అతిథి తెలంగాణ రాష్ట్ర గవర్నర్, శివ ప్రతాప్ శుక్ల,మరియు ప్రాముఖ పరిశోధన సంస్థ భారత్ బయోటెక్ అధినేత డాక్టర్.కృష్ణ ,ఎం.ఎల్ల చేతుల ద్వారా (పీహెచ్డి)డాక్టరేట్ డిగ్రీ పవార్ విజయ్ కుమార్ పోందారు.

## అధికారికంగా విలీన దినం జరిపి పాఠ్యాంశాల్లో చేర్చాలి

* సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా




ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం సిపిఐ పార్టీ జిల్లా సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని శేషగిరి భవన్' జిల్లా కార్యాలయంలో గురువారం తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభ, తెలంగాణ విలీన దినోత్సవం కంచర్ల జమలయ్య అధ్యక్షత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, అమరవీరుల స్తూపం వద్ద ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ సెప్టెంబర్ 17ను ప్రభుత్వాలు అధికారికంగా తెలంగాణ విలీన దినోత్సవంగా ప్రకటించాలని, భావితరాలకు తెలిసేలా చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. అనంతరం తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న అమరవీరుల కుటుంబాలను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, గనిగళ్ల వీరాస్వామి, కందుల భాస్కర్, వాసిరెడ్డి మురళి యూసఫ్ , సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు

## విశ్వకర్మలు అంటేనే సృష్టికి మూలం

* మనుమయ సంఘము ముస్తాబాద్ సభ్యులు



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: విశ్వకర్మలు అంటేనే సృష్టికి మూలమని మనుమయ సంఘము ముస్తాబాద్ సభ్యులు అన్నారు. ముస్తాబాద్ మండలంలో గురువారం విశ్వకర్మ జయంతి వేడుకలను స్థానిక శివకేశవ ఆలయ ప్రాంగణంలో మనుమయ సంఘం ముస్తాబాద్ సభ్యులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మనుమయ సంఘం సభ్యులు, వారి కుటుంబ సభ్యులు మంగళహారతులతో విశ్వకర్మ భగవానుడి పూజా కార్యక్రమంలో ఉత్సాహంగా, భక్తిభావంతో పాలుపంచుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ విశ్వకర్మలు అంటే కేవలం దివ్య ఆయుధాలు, భవనాల నిర్మాణమే కాకుండా విష్ణువు యొక్క గద, ఇంద్రుని వజ్రాయుధం, అర్జునుడి గాండీవ ధనుస్సును కూడా విశ్వకర్మలే తయారు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం అధ్యక్షులు ఓరగంటి సత్యం చారి, ఉపాధ్యక్షులు దుంపేట శ్రీనివాస చారి, కార్యదర్శి ఓరగంటి నరసింహ చారి, కోశాధికారి పొనగంటి బాల నర్సయ్య చారి, గౌరవ అధ్యక్షులు పొనగంటి రఘువీరా చారి, ప్రచార కార్యకర్త సురోజుల నరేంద్ర చారి, కోడుమోజు మహేష్ చారి, మహిళా సభ్యులు పొనగంటి సత్తెమ్మ, ఉమారాణి, దుంపేట శోభ, వి. అరుణ, విజయ, సురోజుల స్వప్న తదితరులున్నారు.

## అభివృద్ధికి మరో పేరు రహదారులు

* మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



ప్రజాస్ఫూర్తి , నల్లగొండ : అభివృద్ధికి మరో పేరు రహదారులని, తమ ప్రభుత్వం రోడ్ల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు .రాష్ట్రవ్యాప్తంగా 40 వేల కోట్ల రూపాయలు ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ రహదారుల పైనే ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు.గురువారం ఆయన నల్గొండ జిల్లా ,మాడుగుల పల్లి మండలం, చెరువు పల్లి గ్రామంలో మాడుగులపల్లి నుండి తిప్పలమ్మ గూడెం ఎక్స్ రోడ్డు వరకు 35 కోట్ల రూపాయల వ్యయంతో విస్తరించి పటిష్టపరిచే రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మండల కేంద్రం నుండి జిల్లా కేంద్రం వరకు డబుల్ రోడ్ల నిర్మాణం చేపట్టడమే కాకుండా, గ్రామాల నుండి మండలాలకు రోడ్లు నిర్మిస్తున్నదని తెలిపారు. ఎల్ నినో ప్రభావం వల్ల తిప్పర్తి, మాడుగులపల్లి మండలాలలో విద్యుత్ సమస్య తలెత్తకుండా 200 కోట్ల రూపాయలతో 220 కెవి సబ్ స్టేషన్ మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఈ నెల 20న పూసలపాడు రోడ్డుకు శంకుస్థాపన చేస్తామని తెలిపారు.

## నస్తీపూర్‌లో ఘనంగా శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం



హత్నూర, (ప్రజాస్ఫూర్తి ): ఓం విశ్వకర్మ సంఘం దౌల్తాబాద్ ఆధ్వర్యంలో శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాన్ని గురువారం నస్తీపూర్ రామాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం జెండా ఆవిష్కరించి, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. యజ్ఞం అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. ఈ సందర్భంగా ఓం విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు శేఖర్‌చారి మాట్లాడుతూ ప్రపంచ మానవాళి సుఖసంతోషాలతో ఉండాలనే సంకల్పంతో ఈ యజ్ఞ మహోత్సవాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ విశ్వకర్మ యజ్ఞ క్రతువులో కవితా శేఖర్‌చారి, సుప్రియ కరుణాకర్‌చారి, భాగ్యలక్ష్మి వేమాచారి, శైలజా మల్లేశంచారి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఓం విశ్వకర్మ సంఘం కార్యదర్శి సత్యనారాయణచారి, రఘుచారి, రమేష్‌చారి, రాజుచారి, శ్రీనివాస్‌చారి తదితరులతో పాటు మహిళా భక్తులు పాల్గొన్నారు.

## బాలానగర్‌లో వేడుకగా 'ప్రజాపాలన దినోత్సవం'

* లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



కూకట్ పల్లి, ప్రజాస్ఫూర్తి : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం బాలానగర్ డివిజన్‌లో ఉత్సాహంగా సాగింది. సెప్టెంబర్ 17 'ప్రజాపాలన దినోత్సవం' పురస్కరించుకుని బాలానగర్ ప్రధాన రహదారిపై కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఖమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వినాయకనగర్ రేషన్ షాప్ వద్ద ఏఎస్ఓ కళ్యాణ్ తో కలిసి అర్హులైన లబ్ధిదారులకు కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.ఈసందర్భంగా బండి రమేష్‌మాట్లాడుతూ...నిత్యావసర సరుకులు, సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి సులభంగా, వేగంగా అందాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకతను పెంచేందుకు, అక్రమాలకు తావు లేకుండా సురక్షితమైన, ట్యాంపర్ ప్రూఫ్ స్మార్ట్ రేషన్ కార్డులను రూపకల్పన చేసినట్లు వెల్లడించారు.

* రాష్ట్రంలో 1.05 కోట్లకు చేరిన రేషన్ కార్డులు: ఏఎస్ఓ కళ్యాణ్

ఏఎస్ఓ కళ్యాణ్ కార్యక్రమంలో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 16.32 లక్షల కొత్త రేషన్ కార్డులను ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. దీనిద్వారా అదనంగా 61.09 లక్షల మందికి ఆహార భద్రత లభించిందన్నారు. కొత్త కార్డుల మంజూరుతో రాష్ట్రంలో మొత్తం రేషన్ కార్డుల సంఖ్య 1.05 కోట్లకు చేరుకుందని, తద్వారా మొత్తం 3.42 కోట్ల మందికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా లబ్ధి చేకూరనుందని వివరించారు.ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి ఏ బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ పుష్పారెడ్డి, బాలానగర్ డివిజన్ అధ్యక్షుడు పులి శివకుమార్, మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు పులి శ్రీకాంత్ పటేల్, అధికార ప్రతినిధి మధుమోహన్, సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, ఎరుపుల మహేందర్, సదా గౌడ్, జల్లా శివ, బి.ఎస్.ఎస్. కుమార్, రేణుక, పద్మావతి, శ్వేత, ఊర్మిళ, సాయి భారతి, ఇంద్రాణి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల ఆరాధ్య దైవం కేసీఆర్

* మాజీ మంత్రి సత్యవతి రాథోడ్




కురవి, మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : గిరిజన రిజర్వేషన్లను 6% నుంచి 10%కి పెంచిన చారిత్రక నిర్ణయానికి కృతజ్ఞతగా, కురవి మండలం, పెద్దతండాలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ఆధ్వర్యంలో కృతజ్ఞత కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కేసీఆర్ చిత్రపటానికి ఆమె పాలాభిషేకం నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ కేసీఆర్ గిరిజనుల ఆరాధ్య దైవమని అన్నారు.ఆత్మగౌరవం, భవనాల నిర్మాణం, రిజర్వేషన్ల పెంపు,పోడు భూములకు హక్కులు వంటివి చారిత్రాత్మక నిర్ణయాలని పేర్కొన్నారు.రాష్ట్రంలో 45 లక్షల మంది గిరిజనులు ఉన్నారని, సెప్టెంబర్ 17 వారి జీవితాల్లో మైలురాయిగా నిలిచిందని అన్నారు. రిజర్వేషన్ల పెంపుతో విద్యా, ఉద్యోగ అవకాశాల్లో ప్రయోజనం కలిగిందన్నారు.విద్య ద్వారానే వికాసం సాధ్యమని నమ్మిన కేసీఆర్, దేశంలో ఎక్కడా లేని విధంగా గిరిజన గురుకులాలను ఏర్పాటు చేసి,గిరిజన బిడ్డల భవిష్యత్తుకు బలమైన పునాది వేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ కుమారి బిందు,బీఆర్ఎస్ నాయకులు శ్రీరామ్ నాయక్,నరహరి గౌడ్,బోడ శ్రీను నాయక్, నాగన్న,మల్యాచారు నరేష్ తదితరులు,కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో జెండా ఎగరేసిన ప్రభుత్వ విప్ డా. రామచంద్రు నాయక్



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి: జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం ఘనంగా జరిగింది. ప్రభుత్వ విప్ డా. జాటోత్ రామచంద్రు నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో అభయహస్తం హామీలు అమలు చేస్తున్నామని, నారాయణపురంలో 780 మంది రైతులకు పట్టా పాస్ పుస్తకాలు ఇచ్చామని, జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లకు 234 కోట్లు జమ చేశామని, మహాలక్ష్మి పథకంలో 4.72 కోట్ల మంది మహిళలు లబ్ధి పొందారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, ఎస్పీ డా. శబరిష్,డి ఎఫ్ బి. లావణ్య,అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్,హౌసింగ్ పిడి పురుషోత్తం,డిఆర్ఓ నాగలక్ష్మి, డి ఆర్ డి ఓ మధుసూదన రాజు, డి ఏ ఓ విజయచంద్ర తదితరులు పాల్గొన్నారు..

## సుందరగిరిలో ఘనంగా విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం..




చిగురుమామిడి, ప్రజాస్ఫూర్తి:సకల చరాచర సృష్టికి ప్రతి సృష్టి గావించి సర్వ మానవాళి మనగడకై అన్ని వృత్తుల వారికి సకల పనిముట్లు కల్పించి ప్రపంచాన్ని ముందుకు నడిపించే విరాట్ విశ్వకర్మ భగవానుని యజ్ఞ మహోత్సవం సందర్భంగా సుందరగిరి గ్రామంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన విశ్వకర్మ భగవాన్ పూజా కార్యక్రమనికి ముఖ్య అతిధులుగా మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,గ్రామ సర్పంచ్ జంగ శిరీష రమణారెడ్డి, ఉపసర్పంచ్ మెడబోయిన రాజులు హాజరై స్వామివారి చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేసి పంచభూతాలకు ప్రతిరూపమైన విశ్వకర్మ పథకాన్ని ఆవిష్కరించి మండలం అంతా సస్యశ్యామలంగా ఉండాలని భగవంతుని ప్రార్థించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్,వార్డు మెంబర్లు పెసరి రాధాకృష్ణ,వంతడుపుల దిలీప్,శ్రీమూర్తి శ్రీనివాస్, గిరబోయిన రవీందర్,ప్యాక్స్ మాజీచైర్మన్ జంగా రమణారెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు కందుకూరి సత్యనారాయణ,ఉపాధ్యక్షులు శ్రీరామోజు రాములు,కోశాధికారి సిలుమోజు శ్రీకాంత్,గౌరవ సలహాదారు రాంపల్లి వెంకటచారి,రామోజు కృష్ణమాచారి సహాయ కార్యదర్శిలు రామోజు చంద్రమౌళి,విశ్వపతి వెంకటేష్, శ్రీరామోజు బ్రహ్మాచారి,కొత్తపెల్లి శ్రీకాంత్,కొత్తపెల్లి వినోద్ కుమార్, చిట్టంపల్లి మురళి, గొల్లపెల్లి సదాచారి,గుగ్గిళ్ళ వేణుమాధవ్, చొప్పదండి సుధాకర్, అనూవోజు బాలకృష్ణ చారి, కందారపు మల్లేశం, అనువోజు చిరంజీవి,వడ్లూరి నరేష్, రంగు రాజేందర్,రమేష్,జగదీశ్వర్ శ్రీనివాస్,కేదారి,ఎదులపురం శ్రీనివాస్,పెద్దపెల్లి రవీందర్, కనపర్తి బ్రహ్మానంద చారి, కందుకూరి సత్యనారాయణ, చొప్పదండి సదాచారి, మూర్తి శ్రీనివాస్,శ్రీనివాస్,తిరుపతి ప్రశాంత్,సూర్య ప్రకాష్ రాజు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కార్యాలయంలో ప్రజా పాలన వేడుకలు



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా, జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గురువారం జిల్లా ఎస్పీ డా. శబరీష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య పాలనలో ప్రజా సంక్షేమం, పారదర్శకత, జవాబుదారీతనం కీలకమని, ప్రభుత్వ సేవలు అర్హులందరికీ అందాలని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన బాధ్యతని, ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది.

## తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎర్రజెండా ఎగరాలి




మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని బీజేపీ వక్రీకరిస్తోందని, సెప్టెంబర్ 17 విమోచన కాదు, విలీన దినోత్సవమని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్. వీరయ్య అన్నారు. మహబూబాబాద్ వీఆర్ఎన్ గార్డెన్ లో జరిగిన వార్షికోత్సవ సభలో ఆయన మాట్లాడారు.భూమి కోసం,వెట్టి చాకిరీ విముక్తి కోసం 1946 నుండి 51 వరకు పోరాటం జరిగిందని, పరేడ్ గ్రౌండ్ సభలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్, భగవంత్ ఖుబా ఎర్రజెండా ప్రస్తావన లేకుండా వేడుకలు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్ణపు సోమయ్య, సమ్మెట రాజమౌళి, నాయకులు రావుల రాజు,దుద్దెల రామ్మూర్తి,చాగంటి భాగ్యమ్మ, కుమ్మరిగుంట్ల నాగన్న,హేమా నాయక్,బానోతు వెంకన్న,గౌని వెంకన్న, దుగ్గి లక్ష్మీనారాయణ, బానోత్ బాబు,పట్ల మధు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యేపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం: కాంగ్రెస్ ఫిర్యాదు

మల్కాజిగిరి, సెప్టెంబర్ 17: మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ గౌతమ్‌నగర్ మాజీ కార్పొరేటర్ భర్త రాము యాదవ్‌పై కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్కాజిగిరి, నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంతో సంబంధం లేని ఓ హత్య కేసులోని వ్యక్తికి సంబంధించిన ఫొటోలు, వీడియోలను మైనంపల్లి హనుమంతరావు, అప్పటి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జితో కలిసి ఉన్నట్లుగా సోషల్ మీడియాలో ప్రచారం చేస్తూ ఆయన ప్రతిష్టకు భంగం కలిగించేలా రాము యాదవ్ వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.గతంలోనూ సంబంధం లేని వ్యక్తిగత, రాజకీయ




వ్యవహారాలను మైనంపల్లి హనుమంతరావుకు ఆపాదిస్తూ తప్పుడు ప్రచారం చేశారని, ఈ వ్యవహారంపై గతంలో కేసులు నమోదైన విషయాన్ని వారు ప్రస్తావించారు.అలాగే మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి తన అనుచరుల ద్వారా పలువురు వ్యక్తులను పార్టీ నాయకులుగా ప్రోత్సహిస్తూ మైనంపల్లి హనుమంతరావుపై దుష్ప్రచారం చేయిస్తున్నారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాన్ని నిలిపివేయాలని, లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వెంకటి యాదవ్, బీకే శ్రీనివాస్, ఎస్.ఆర్. ప్రసాద్, కొత్తపల్లి ఉపేందర్‌రెడ్డి, సంపత్ గౌడ్, వినోద్ యాదవ్, ప్రవీణ్, శ్రీకాంత్, మంద భాస్కర్ మాదిగ, కపిలేశ్వర్, సిరిగిరి రాజు, పార్థసారథి, నరేష్, అరుణ్, చెన్నారెడ్డి, రాఘవన్, యూసుఫ్, రామచందర్, శంకర్, బాలాజ్, పిట్ల నాగరాజు, ఆశ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఔట్ సోర్సింగ్ ఉద్యోగి కుటుంబానికి కోటి రూపాయల బీమా ఇవ్వాలి

* **బీమా అమలులో ఏజెన్సీ నిర్లక్ష్యం, బాధిత కుటుంబం ఆవేదన**




మహబూబాబాద్,ప్రజాస్ఫూర్తి : తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన http://G.O.Ms.No.77 ప్రకారం, మృతి చెందిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగికి చెందిన కోటి రూపాయల ప్రమాద బీమా ప్రయోజనాన్ని బాధిత కుటుంబానికి అందించాలని డిమాండ్ వినిపిస్తోంది.మహబూబాబాద్ లోని తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలలో పిజిటి గా పనిచేసిన షేక్ గౌస్ మియా,13082026న రైలు ప్రమాదంలో మృతి చెందారు.ఆయన భార్య షాకిరా బేగం, పాఠశాల ప్రిన్సిపాల్ డా. జి. శ్రీనివాసరావు ను కలిసి బీమా ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని వినతి పత్రం అందజేశారు.అయితే, పే స్లిప్ లు జనరేట్ కాకపోవడం, ఈపీఎఫ్ వివరాలు పోర్టల్ లో కనిపించకపోవడం వల్ల బీమా అమలులో జాప్యం జరుగుతోందని ఉద్యోగులు తెలిపారు.సమస్య పరిష్కారం కోసం ప్రిన్సిపాల్, ఆహాన్ ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ ప్రతినిధిని పిలిపించారు.ప్రతినిధి వస్తానని చెప్పి రాకపోవడంతో, ప్రిన్సిపాల్, మృతుని భార్య,వక్ఫ్ ప్రొటెక్షన్ మాజీ సభ్యులు మహమ్మద్ అఖిలుల్లా విజిలెన్స్ బృందం మధ్యాహ్నం 12:30 నుండి 3:30 గంటల వరకు వేచి చూశారు. ఫోన్ కు కూడా స్పందించలేదని ఆరోపించారు.అర్హులైన ప్రతి ఉద్యోగికి బీమా కవరేజ్ అందేలా చర్యలు చేపట్టాలని వారు కోరారు.

## జీడిమెట్ల డివిజన్ లో తెలంగాణ విమోచన దినోత్సవం



జీడిమెట్ల, ప్రజాస్ఫూర్తి : తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ (కుత్బుల్లాపూర్ డివిజన్) పరిధిలోని అయోధ్య నగర్‌లో జాతీయ జెండాను బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి ఆవిష్కరించి, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వీర తెలంగాణ యోధుల త్యాగాలను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారి పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శంగా నిలుస్తూ, తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు,నార్లకంటి దుర్గయ్య,నార్లకంటి ప్రతాప్,నల్లనాగుల కృష్ణ,అంజయ్య,వీరేశం,సతీష్ చక్రవర్తి,ఎశ్వంత్,నవీన్ రెడ్డి,పాపయ్య దొర,శ్రవణ్ బోస్,క్రాంతి,శ్రవణ్,రాజు,మహేష్, మూర్తి,శివ తదితరులు పాల్గొన్నారు.

## బస్తీ అభివృద్ధికి నూతన కమిటీ సభ్యులు పాటుపడాలి

* **బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు జె కె శేఖర్ యాదవ్**



జగద్గిరిగుట్ట,ప్రజాస్ఫూర్తి : బస్తీ అభివృద్ధికి నూతన కమిటీ సభ్యులు పాటుపడాలని ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు జె కె శేఖర్ యాదవ్ అన్నారు. గురువారం న్యూ రాజీవ్ గాంధీ నగర్ అధ్యక్షులు ఇటీవలే అధ్యక్ష ఎన్నికైన సందర్భంగా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు జె కె శేఖర్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలవ తో సత్కరించి మీయొక్క సహాయ సహకారాలు ఉండాలని కోరారు.అనంతరం శేఖర్ యాదవ్ మాట్లాడుతూ బస్తి సమస్యలపై నిరంతరం పోరాడి వాటి పరిష్కారానికి కష్టపడలని బస్తి లో ఏ సమస్యలున్నా తన దృష్టికి తీసుకొస్తే అధికారుల దృష్టికి , ఎంపీ ఈటల రాజేందర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులందరికీ శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈకార్యక్రమంలోఅధ్యక్షులు మధుసాగర్, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు కిషోర్, రాములు, రాజు ,నాగ తదితరులు పాల్గొన్నారు.

## మాణిక్యేశ్వరమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



జగద్గిరిగుట్ట,ప్రజాస్ఫూర్తి : భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు జెకె శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో జగదిరిగుట్ట కొండపై ఉన్న మాణిక్యేశ్వరమ్మ ఆలయంలో ప్రజా సేవ లో 25 సంవత్సరాలు సుపరిపాలన, సంక్షేమం,దేశ నిర్మాణం కోసం పరితపించిన ప్రపంచ నాయకుడికి ఆయురారోగ్యాలు ఉండాలని కోరుకుంటూ మన వంతుగా ఒక్క దీపం వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

### విమోచన దినోత్సవంలో
## సతీష్ మ్యూజిక్ అకాడమీ డప్పు బృందం సందడి



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి: తెలంగాణ రాష్ట్ర 79వ విమోచన దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన సతీష్ మ్యూజిక్ అకాడమీ డప్పు కళా బృందం అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంది. అకా డమీ డైరెక్టర్ డప్పు సతీష్ అమరవరపు ఆధ్వర్యంలో 50 మంది మహిళా డప్పు కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక విన్యాసాలతో ప్రేక్షకులను అలరించారు.ప్రధాన కార్యక్రమంలో ఉత్సాహభరితమైన డప్పు వాయిద్యంతో పాటు సమన్వయంతో కూడిన విన్యాసాలను ప్రదర్శించారు. మహిళా కళాకారుల డప్పు ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని డైరెక్టర్ డప్పు సతీష్ అమరవరపు తెలిపారు.హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని అప్పన్నపేట, పొనుగోడు, హనుమంతులగూడెం, పరెడ్డిగూడెం,దిర్శించర్ల,శ్రీనివాసపురం, గానుగబండ, కల్మల్‌చెరువు తదితర గ్రామాలకు చెందిన కళాకారులు ఈ డప్పు బృందంలో పాల్గొన్నారు.గ్రామీణ కళారూపమైన డప్పుకు రాష్ట్రస్థాయి వేదికపై గుర్తింపు తీసుకురావడంతో పాటు, మహిళా కళాకారులు తమ ప్రతిభను చాటుకోవడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమానికి భారత ఉప రాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్,తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల,కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి,కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్,బీజేపీ నాయకుడు ఈటల రాజేందర్ తదితరులు హాజరయ్యారు.

## కార్యకర్త కుటుంబాలకు భరోసా

* **కోదాటి సైదులు కుటుంబానికి రూ.35 వేల ఆర్థిక సహాయం**



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి: కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని ఆచరణలో చూపిస్తూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు పిల్లుట్ల రఘు ముందుకు సాగుతున్నారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే కార్యకర్తల కుటుంబాల కష్టాల్లోనూ భాగస్వామిగా నిలుస్తూ, వారికి ధైర్యం కల్పిస్తున్న ఆయన నాయకత్వానికి మరో వెలిదండ గ్రామంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని వెలిదండ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త కోదాటి సైదులు ఇటీవల విద్యుత్ షాక్‌తో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న పిల్లుట్ల రఘు వెంటనే సైదులు కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. విషాదంలో ఉన్న కుటుంబానికి తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో రూ.35,000 ఆర్థిక సహాయాన్ని సైదులు కుటుంబానికి అందజేశారు. కేవలం మాటలకే పరిమితం కాకుండా, ఆపదలో ఉన్న కార్యకర్త కుటుంబానికి ప్రత్యక్షంగా సహాయం అందించడం ద్వారా పిల్లుట్ల రఘు తన నాయకత్వ బాధ్యతను చాటుకున్నారని పార్టీ శ్రేణులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు గుగులోతు కృష్ణ కోనాయిగూడెం సర్పంచ్ సైదులు శంబిరెడ్డి వేణు యాదవ్ నల్లపాటి భాస్కర్ వెంకటరెడ్డి దేవర బాలకృష్ణ గడ్డం అనీలు కొంపెల్లి సోమయ్య కామర్ల రవి గుంటి వెంకటేశ్వర్లు దేవర శ్రీధర్ పాల్గొన్నారు

### జన్నారంలో మహిళలకు
## హెర్బల్ ధూప్ స్టిక్స్ తయారీ శిక్షణ కార్యక్రమం ప్రారంభం




ప్రజాస్ఫూర్తి ,జన్నారం : గ్రామీణ మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి ఆర్థికంగా స్వావలంబన సాధించే దిశగా ఈ.డి.ఐ.ఐ ఆధ్వర్యంలో ఎం ఎస్ డి పి 158 హెర్బల్ ధూప్ స్టిక్స్ తయారీ శిక్షణ కార్యక్రమం జన్నారంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐకెపి ఎపిఎం లలిత మాట్లాడుతూ మహిళలు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకుని హెర్బల్ ధూప్ స్టిక్స్ తయారీలో నైపుణ్యం సాధించాలని సూచించారు. శిక్షణ అనంతరం స్వయం ఉపాధి ద్వారా ఆదాయం పొందాలని పిలుపునిచ్చారు. అనంతరం ఈ డి ఐ ఐ ప్రాజెక్ట్ ఆఫీసర్ బుక్యా దేవేందర్ మాట్లాడుతూ మహిళలకు కేవలం ధూప్ స్టిక్స్ తయారీపై ప్రాక్టికల్ శిక్షణ మాత్రమే కాకుండా, ఉత్పత్తి నాణ్యత, ప్యాకేజింగ్, మార్కెటింగ్, వ్యాపార అభివృద్ధిపై పూర్తి అవగాహన కల్పిస్తామన్నారు. ఈ శిక్షణ ద్వారా మహిళలు కొత్త నైపుణ్యాలు నేర్చుకుని వాటిని ఆదాయ వనరుగా మార్చుకుని కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుపరుచుకునే అవకాశం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ, ఐకెపి అధికారులు, సి బి ఓ ప్రతినిధులు, సీసీ సునీత, ట్రైనర్ లక్ష్మి,మహిళలు పాల్గొన్నారు.

## 22/ఎ నిషేధిత జాబితా నుంచి కాలనీల స్థలాలను తొలగించాలి

* **మేడ్చల్మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్‌కు మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ వినతి**



కుత్బుల్లాపూర్,ప్రజాస్ఫూర్తి: 22/ఎ జాబితాలో చేర్చిన పద్మానగర్, మారుతినగర్ కాలనీల స్థలాలను పరిశీలించి, న్యాయపరంగా అర్హమైన స్థలాలను నిషేధిత జాబితా నుంచి తొలగించి కాలనీవాసులకు న్యాయం చేయాలని గురువారం కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో కాలనీవాసులు జిల్లా కలెక్టర్ మనో చౌదరిని కలెక్టరేట్ లోని వారి కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పరిధిలోని పద్మానగర్, మారుతినగర్ కాలనీలకు చెందిన ఇళ్ల స్థలాలను 22/ఎ ప్రొహిబిటెడ్ జాబితాలో చేర్చిన విషయాన్ని పరిష్కరించాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో 22/ఎ జాబితాలో చేర్చిన భూముల వివరాలను కూడా పరిశీలించి, అర్హత ఉన్న భూములను జాబితా నుంచి తొలగించాలని కోరారు, అదేవిధంగా గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో అన్ని అనుమతులు అన్ని రకాల ఆధారాలు ఉన్నప్పటికీ కాలనీ వాసుల ఇళ్ల స్థలాలను నిషేధిత జాబితాలో పెట్టి అక్రమ వసూళ్లకు పాల్పడ్డారని విమర్శించారు, నిన్న ముఖ్యమంత్రి సైతం అసెంబ్లీలో సానుకూలంగా ప్రకటన చూసి న్యాయమైన స్థలాలను వాటి జాబితా నుండి తొలగించేందుకు కృషి చేస్తామని చెప్పడంతో వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.ఈ విషయంపై కలెక్టర్ మనో చౌదరి సానుకూలంగా స్పందించి, సంబంధిత ఆర్డీవో మరియు ఎమ్మార్వో అధికారులకు ఆ స్థలాల వివరాలను పరిశీలించి అందించాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అనంతరం తమ సమస్యపై సానుకూలంగా స్పందించిన మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ కి , జిల్లా కలెక్టర్ మనో చౌదరి కి కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పద్మానగర్, మారుతినగర్ కాలనీల సంక్షేమ సంఘాల సభ్యులు, కాలనీవాసులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17 విద్రోహ దినమే



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : సెప్టెంబర్ 17 విమోచన కాదు, విలీనం కాదు, ముమ్మాటికీ విద్రోహ దినమేనని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మండల వెంకన్న అన్నారు. మహబూబాబాద్ పట్టణంలోని బట్టు అంజయ్య స్మారక భవనంలో జరిగిన సదస్సుకు జిల్లా నాయకులు కామ్రేడ్ సూర్యం అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథిగా మండల వెంకన్న మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను రాజకీయ లబ్ధి కోసం వక్రీకరించవద్దని హితవు పలికారు.రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గౌని ఐలయ్య మాట్లాడుతూ, ప్రజా పోరాటాల వాస్తవ చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నందగిరి వెంకటేశ్వర్లు, జడ సత్యనారాయణ, గుజ్జు దేవేందర్, హాలావత్ లింగన్న, ఎస్. పుల్లయ్య, శ్రీశైలం, జి. సక్రు, పర్వత కోటేశ్, శివారపు శ్రీధర్, సామ పాపయ్య, బట్టు చైతన్య, ఊకె పద్మ, గుజ్జు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవం



జీడిమెట్ల, ప్రజాస్ఫూర్తి: జీడిమెట్ల డివిజన్(కుత్బుల్లాపూర్ డివిజన్) పరిధి జీడిమెట్ల గ్రామం లో బ్రహ్మంగారి గుట్ట వద్ద శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రాహ్మేంద్రస్వామి వారి ఆలయం లో శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవం గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి యజ్ఞ మహోత్సవ కార్యక్రమం లో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ స్వామి వారి కృపతో ప్రజలంతా సుఖ సంతోషాలతోఉండాలని కోరారు. ఈ కార్యక్రమం లో కృష్ణమా చారీ,సంతోష్ చారీ,వెంకటేష్ చారీ,శేఖర్ చారీ,రాజేష్ చారీ,నార్లకంటి దుర్గయ్య,నార్లకంటి ప్రతాప్,నల్లనాగుల్ కృష్ణ,సతీష్ చక్రవర్తి,నాగదీప్ గౌడ్,పాపయ్య దొర,మహేష్,వర్మ,శివ,హేమంత్,వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు



జగద్గిరిగుట్ట,ప్రజాస్ఫూర్తి: వినాయక నవరాత్రిఉత్సవాల సందర్భంగా జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోపలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను గురువారం మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ సందర్శించి గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పలువురు ఏర్పాటు చేసిన అన్నదానకార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,మండప నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నిదానాల్లో అన్నదానం గొప్పది

ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట:అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని మున్సిపల్ కౌన్సిలర్ లు బత్తుల ఝాన్సీ రమేష్, గాలి సాయికిరణ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని 43వ వార్డ్ నెహ్రూ నగర్ లో కౌన్సిలర్ బత్తుల ఝాన్సీ రమేష్ సౌజన్యంతో జరుగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల 38వ వార్షికోత్సవం సందర్భంగా నెలకొల్పిన వినాయకుని విగ్రహం వద్ద బత్తుల వెంకటరాజు రమణమ్మ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దాతలు డాక్టర్ శ్రీరామ్ కుమార్ స్రవంతి, సుంకరి సందీప్ శ్రావణి,యాపాల వెంకటరెడ్డి అరవింద, మహమ్మద్ రఫీ, మట్టపల్లి లింగయ్య సత్యవతి, గుంజ రామకృష్ణ కోటేశ్వరి, శ్రీరామ్ భవాని,బత్తుల నాగరాజు, మెకానిక్ మస్తాన్, కుంచం దుర్గారావు,కరాటే సయ్యద్, మీనయ్య, వేముల మోహన్, నక్కల రవి, పామిశెట్టి బాలయ్య, నిఖిల్,వెంకన్న, రఘు, శ్రీనివాస్, లింగయ్య, ప్రమీల,లావణ్య, విజయ, రమణి, రమణ, నిర్మల, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎం ఆధ్వర్యంలో సాయుధ పోరాట వార్షికోత్సవం




మహబూబాబాద్,ప్రజాస్ఫూర్తి మహబూబాబాద్ మండలం,జంగిల్ కొండ గ్రామంలో సీపీఎం మండల పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవ సభ ఘనంగా జరిగింది. గ్రామంలో ఎర్రజెండాలతో ప్రదర్శన నిర్వహించి అమరవీరులకు నివాళులు అర్పించారు. ముఖ్యఅతిథిగా సీపీఎం మండల కార్యదర్శి దుద్దెల రామ్మూర్తి పాల్గొని మాట్లాడారు.దొరల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిగిన మహత్తర పోరాటమే సాయుధ పోరాటమని అన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నయా జమీందారీ వ్యవస్థను ప్రోత్సహిస్తూ,భూ సేకరణ చట్టాలను అమలు చేయడం లేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలోపులి వెంకటేశ్వర్లు, వెలిశాల సుధాకర్, చేపూరి గణేష్, నాగేల్లి సురేష్,పులి రాజేష్,గోల్కొండ మల్లయ్య, ఓర్సు కుమారస్వామి, ఉప్పల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు



హుస్నాబాద్, ప్రజాస్ఫూర్తి : తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా మండలంలోని వంగరామయ్యపల్లెలో బీజేపీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. మండల అధ్యక్షుడు భూక్యా సంపత్ నాయక్ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ కోసం పోరాడిన వారి త్యాగాలను స్మరించుకోవాలని అన్నారు. అనంతరం అమరవీరులకు నివాళులర్పించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని మిర్జాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో మండల ప్రధాన కార్యదర్శులు బైరి అరుణ్, తడిసిన రమేష్, మండల ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు లావుడియా రాజన్ నాయక్, యువ మోర్చా మండల అధ్యక్షుడు సొల్లు రజనీకాంత్, బూత్ అధ్యక్షులు లావుడియా ధన్సింగ్, పుట్ట కొమురయ్య పార్టీ నాయకులు ఇటికాల కుమారస్వామి, బొమ్మగాని ఈశ్వర్, లావుడియా రాజు రాజేందర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐవైఎఫ్ చిగురుమామిడి మండల ఇన్చార్జిగా కూన కృష్ణంరాజు నియామకం...



చిగురుమామిడి, ప్రజాస్ఫూర్తి: ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ (ఏఐవైఎఫ్) చిగురుమామిడి మండల ఇన్చార్జిగా ఇందుర్తి గ్రామానికి చెందిన ప్రముఖ యువజన నాయకుడు కూన కృష్ణంరాజు నియమితులయ్యారు.ఈ మేరకు సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందే స్వామి,సిపిఐ మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డి లు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఏఐవైఎఫ్ బలోపేతానికి,యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృష్ణంరాజు నిరంతరం కృషి చేస్తారనే నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించినట్లు పేర్కొన్నారు.మండలంలోని నిరుద్యోగ, యువజన సమస్యలపై పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని వారు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కూన కృష్ణంరాజు మాట్లాడుతూ భగత్ సింగ్ కలలుగన్న దేశం సాధించడమే లక్ష్యంతో పనిచేస్తామని,యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామన్నారు.తన నియామకానికి సహకరించిన ఏఐవైఎఫ్ జిల్లా, మండల నాయకత్వానికి కూన కృష్ణంరాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, మండలాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు శ్రమిస్తానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.తన నియామకానికి సహకరించిన కాంతాల శ్రీనివాస్ రెడ్డి, అందె చిన్నస్వామి,బూడిద సదశివ, పైడిపెల్లి వెంకటేష్ గౌడ్,ఎండీ ఉస్మాన్ పాషాలకు ధన్యవాదములు తెలిపారు,కృష్ణంరాజు నియమకం పట్ల మండలంలోని పలు గ్రామాల్లో యువకులు స్వీట్లు పంపిణీ చేసి హర్షం వ్యక్తం చేశారు.

# ముగ్గురు కుమారుల మృతితో మనస్తాపంతో వృద్ధ దంపతుల ఆత్మహత్య

ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: ముగ్గురు కుమారులు వివిధ కారణాలతో మృతి చెందడంతో తీవ్ర మనస్తాపానికి గురైన వృద్ధ దంపతులు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటన గబ్బెట గ్రామంలో చోటుచేసుకుంది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జనగామకు చెందిన కర్రం లలిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు, ఆమె తల్లిదండ్రులు గైని లక్ష్మి (86), గైని పుల్లయ్య (91) దంపతులు గబ్బెట గ్రామానికి చెందినవారు. వీరికి ఐదుగురు సంతానం కాగా, ఇద్దరు కుమార్తెలు, ముగ్గురు కుమారులు ఉన్నారు. అయితే, కాలక్రమంలో ముగ్గురు కుమారులు వివిధ కారణాలతో మృతి చెందారు. దీంతో తమ పిల్లలను కోల్పోయిన బాధను తట్టుకోలేక వృద్ధ దంపతులు తీవ్ర మనోవేదనకు గురైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. కుమారుల మరణం తర్వాత వృద్ధ దంపతులు తరచూ దిగులుగా ఉంటూ, తమ జీవితంలో ఆనందం లేకుండా పోయిందని కుటుంబ సభ్యులతో చెప్పేవారని సమాచారం. వృద్ధాప్యంలో ఇతరులకు భారం కావద్దనే భావన కూడా వారిలో పెరిగినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెంది, ఇద్దరూ కలిసి పురుగుల మందు తాగినట్లు పోలీసులు తెలిపారు. పురుగుల మందు తాగిన విషయం గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే వారిని ఆస్పత్రికి తరలించేందుకు ప్రయత్నించినప్పటికీ, అప్పటికే పరిస్థితి విషమించడంతో ఇద్దరూ మృతి చెందినట్లు సమాచారం. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. గ్రామంలోనూ విషాద వాతావరణం నెలకొంది.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు తెలిసింది.

# ఈత ను పాఠ్యాంశంలో చేర్చేంత వరకు తాను గృహనిర్బంధంలో నిరాహార దీక్ష చేస్తా

*** సామాజిక పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్**

కుత్బుల్లాపూర్, ప్రజాస్ఫూర్తి: ఈత ఒక సాధన అని పాఠ్యాంశంలో చేర్చేంత వరకు, తాను గృహనిర్బంధంలో నిరాహార దీక్ష చేస్తానని సామాజిక పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈత వచ్చినవాడు నోటితో నీళ్లు చిమ్ము తాడు కాళ్లు చేతులు నీళ్లపై కొడతాడు, ఈతరాని వాడు భయంతో చేతులు పైకి కాళ్లు కిందకు నీళ్లు తాగుతాడు మునిగి చనిపోతాడని, ఆ సమయంలో ఎవరైనా వెళ్ళితే గట్టిగా వాటేసుకుంటాడు ఇద్దరు చనిపోతారన్నారు.వారినికాపాడేందుకు తాడు గాని,చున్ని కానీ చీర కానీ ధోతి గాని కర్ర కాని,అందివ్వాలి, తల వెంట్రుకలు బట్టి లాగాని అని విద్యార్థులకు బోధించాలన్నారు. ఈత వస్తే రెండు మార్కులు ఇస్తామని నాలుగవ తరగతి నుంచి విద్యార్థులకు చెప్పాలి, తరగతి గదిలో తీరి రూపములో,చెప్పాలన్నారు. ఈ విధంగా ప్రాక్టికల్ తల్లిదండ్రులు నేర్పిస్తారు, ప్రభుత్వ ఉద్యోగం రావాలన్న ఈత కంపల్ సరి అని చెప్పాలన్నారు. ఈ పోరాటం 25 సంవత్సరాల నుండి వైయస్సార్ మొదలు, స్థానిక శాసనసభ్యులు, మరియు విధాన సభ్యులకు, ఎమ్మెల్సీ,ఐఐటి రామయ్య కు, ఇప్పుడున్న ముఖ్యమంత్రి వరకు 32 మంది జిల్లా కలెక్టర్లకు,గవర్నర్కు విద్యాశాఖ మంత్రులకు వినతి పత్రం ఇచ్చినాను మొన్ననే ప్రస్తుత విద్యాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి కి వినతి పత్రం ఇచ్చినాను ఆయన శ్రద్ధగా విన్నారు అది క్రీడలలో ఒక పాఠ్యాంశంగా చేరుస్తానని మాట ఇచ్చారు, ఇంకా ఎంతమంది విద్యార్థులు చనిపోతే ఈ అధికారులు ప్రజాప్రతినిధులు స్పందిస్తారు, (ఈ రోజు పత్రికల్లో చదివాను మీడియాలో



చూశాను సంగారెడ్డి జిల్లాలో ఆరుగురు విద్యార్థులు చనిపోవడం అందులో ఇద్దరు విద్యార్థులకు ఈత రావడంతో పైకి రావడం గమనించండి, )పాఠ్యంశం చేర్చాలని, స్విమ్మింగ్ పూల్ కట్టే అవసరం లేదు, పాఠ్యంశం లో పెడితే చాలు ప్రతి విద్యార్థికి 50% అవగాహన వస్తుంది పాము విషం అని చెప్పారు,టీచర్ తేలు కుడుతదని, విషం,చెప్పింది టీచర్, తల్లిదండ్రులు,కరెంట్ వైర్ షాట్ కొడుతుందని చెప్పారు కానీ ఈతరానిది చెరువుల్లో,కాలువల్లో బావులలో,దిగ రాదు అని ఎవరు చెప్పలేదన్నారు. కాలువ పక్కన, చెరువు గట్టు పైన, వెళ్లే వారు, చూసిన ఎవ్వరు కూడా ఎందుకు దిగినారు నీళ్లలో మీకు ఈత వస్తుందా అని అడిగిన మానవులు ఎవరు,లేరు,చనిపోయిన తర్వాత ధర్నా చేస్తారు నష్టపరిహారం ఇవ్వమంటారు ఎమ్మెల్యే రావాలి మంత్రి రావాలి అధికారులు రావాలని ధర్నాలు చేస్తారు, నష్టపరిహారం ఇవ్వమంటారు ప్రతి ఒక్కరూ ఈత నేర్చుకోవాలని ఎవ్వరు కూడా ప్రకటన చేయరు , పెళ్లి కాగానే, రెండు సంవత్సరాల లోపు పిల్లలు కలగకపోతే తల్లి కానరాని రాయికి, తెలిసిన ప్రతి డాక్టర్ను మొక్కుతుంది, తల్లిదండ్రుల ఘోష ఎంతుంటుందో ఒకసారి ఆలోచించండి, ఈ రోజుల్లో ఒక్కరు లేక ఇద్దరు చాలు అంటున్నాం, అందుకని పాఠ్యాంశంలో చేర్చాలని నా ప్రయత్నం, కన్న తల్లితండ్రుల కడుపు కోత,గోశ, ఆవేదన, పొడుపు కథ రూపంలో పాఠ్యాంశం తయారుచేసి అన్ని ప్రభుత్వాలకు ఇచ్చాను, వినాయక చవితి నిమజ్జనంతదుపరి, పాఠ్యాంశంలో చేర్చేంత వరకు, తాను గృహనిర్బంధంలో నిరాహార దీక్ష చేస్తానని తెలియజేశారు.

# విశ్వబ్రాహ్మణుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

*** జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల గంగాధర్**

ప్రజాస్ఫూర్తి ,జన్నారం: విశ్వబ్రాహ్మణుల కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల గంగాధర్ కోరారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని వాసవినగర్ లో వినాయక మండపం వద్ద భగవాన్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులంతా ఆర్థికంగా వెనుకబడ్డారన్నారు .తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విశ్వబ్రాహ్మణుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. అనంతరం




విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ బక్కయ్య,ఎస్సై గుర్రం ఉదయ్ కిరణ్,గిర్దావర్ వెంకటేశం, ఉపసర్పంచి అప్పాల జలపతి, పలువురు పుర ప్రముఖులను శాలువాలు కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల గంగాధర్, పూజారి నందయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరాముల వెంకటేష్, జిల్లా కార్యదర్శి రామచంద్రం, మండల కార్యదర్శి బండోజు లక్ష్మీ నరసయ్య, నాయకులు కట్ట వెంకటేష్, మన్మధ చారి రాగుల చారి, ఉప్పు శ్రీనివాస్, పూజారి నందయ్య అలియాస్ కల్వకోట నారాయణ, ఎస్. వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# ముద్దెంగూడలో సేంద్రీయ వ్యవసాయం సాగుతో రైతులకు అధిక దిగుబడులు...

*** సాగు ఖర్చులు తగ్గించుకొని ఆదాయాన్ని మెరుగుపరుచుకునేలా రైతులకు అవగాహన**



చిగురుమామిడి, ప్రజాస్ఫూర్తి:రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం ముద్దెంగూడ గ్రామంలో వెలస్పున్ ఫౌండేషన్ సహకారంతో జనవికాస్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం సేంద్రీయ వ్యవసాయంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సేంద్రీయ వ్యవసాయ నిపుణులు శ్రీకాంత్ మాట్లాడుతూ సేంద్రీయ,ప్రకృతి వ్యవసాయం యొక్క ప్రాముఖ్యత,ప్రయోజనాలను రైతులకు వివరించారు.సాగు ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు రైతుల ఆదాయాన్ని మెరుగుపరచుకునేందుకు మల్టీ లేయర్ క్రాపింగ్, కూరగాయల సాగు, వరి-చేపల సమీకృత సాగు, జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ వంటి విధానాలను వివరించారు.జ్వర్డ్స్ సీఈఓ పెండ్లి సంపత్ కుమార్ రైతులకు మట్టి నమూనాల సేకరణ, మట్టి పరీక్షలు, కిచెన్ గార్డెన్లు, జీవ ఎరువులు, బయో కంట్రోల్ ఏజెంట్లు, మిశ్రమ పంటల సాగు, ఆరు నెలల డెమోన్స్ట్రేషన్ మోడల్స్, బయోరిసోర్స్ సెంటర్లు,బ్యాక్యార్డ్ పౌల్ట్రీ వంటి స్థిరమైన జీవనోపాధి, ఆదాయ మార్గాలపై అవగాహన కల్పించారు.సేంద్రీయ వ్యవసాయ పద్ధతుల ద్వారా నేల సారాన్ని, నేలలోని సేంద్రీయ కార్బన్ను పెంచుకోవాల్సిన అవసరాన్ని వివరించారు.అలాగే రైతులకు సేంద్రీయ ధృవీకరణ ప్రక్రియ,భవిష్యత్తులో సేంద్రీయ ఉత్పత్తులకు ఉన్న మార్కెటింగ్ అవకాశాలు,ఎగుమతులు, మెరుగైన మార్కెట్ ధరలు, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ, ఎఫ్ పిఓల ద్వారా మార్కెటింగ్ వంటి అంశాలను వివరించారు.వెలస్పున్ ఫౌండేషన్ సహకారంతో రైతులకు మార్కెట్ అనుసంధానం,సేంద్రీయ ఉత్పత్తులకు మెరుగైన మార్కెట్ అవకాశాలను కల్పించే దిశగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమం ద్వారా రైతుల్లో సుస్థిర వ్యవసాయ పద్ధతులపై అవగాహన పెంపొందించడం, సాగు ఖర్చులను తగ్గించడం, నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, సేంద్రీయ ఉత్పత్తులకు మార్కెట్ అవకాశాలను కల్పించడం,రైతులకు స్థిరమైన ఆదాయ మార్గాలను అభివృద్ధి చేయడం ప్రధాన లక్ష్యాలుగా వివరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్సింహులు, ఉపసర్పంచ్ శివకుమార్,పంచాయతీ కార్యదర్శి, రైతులు లింగం, వెంకటయ్య, డెమో యూనిట్ రైతు గోపాల్,జ్వర్డ్స్ సేంద్రీయ వ్యవసాయ కోఆర్డినేటర్ రామకృష్ణ,రాజు తదితర రైతులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా విమోచన దినోత్సవం

గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని గరిడేపల్లి మండల వ్యాప్తంగా గురువారం వేడుకలు నిర్వహించారు. మండలంలోని ఎమ్మార్వో, ఎంపీడీవో, పోలీస్ స్టేషన్ పలు ప్రభుత్వ కార్యాలయాల్లో,గ్రామ పంచాయతీలలో అధికారులు, సిబ్బంది,ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ప్రభుత్వ కార్యాలయాలు,గ్రామ పంచాయతీల వద్ద నిర్వహించిన కార్యక్రమాల్లో అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ విమోచన దినోత్సవం ప్రాధాన్యతను వివరించారు. తెలంగాణ ప్రాంత ప్రజలు స్వేచ్ఛ కోసం సాగించిన పోరాటాన్ని,



ఎందరో ఉద్యమకారుల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో పంచాయతీ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మార్వో కార్యాలయంలో ఇన్చార్జి డిటి కే.నగేష్,ఎస్సై శ్రీకాంత్ గౌడ్,ఎంపీడీవో సరోజ, ఎంపీ ఓ ఇబ్రహీం రాయినిగూడెం సర్పంచ్ గుండు రామాంజిగౌడ్, గరిడేపల్లి సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య గౌడ్ పొనుగోడు సర్పంచ్ కటకం వేణు అధికారులు, ఉద్యోగులు,పంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు,యువత,స్థానికులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లలో సాంకేతిక సమస్యలకు చెక్ పెట్టండి

*** చీఫ్ ఇంజనీర్ చైతన్యకు ఎమ్మెల్యే డా. మురళి నాయక్ వినతి**

మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి :సాంకేతిక కారణాలతో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించి,వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. భూక్యా మురళి నాయక్ కోరారు.ఈ మేరకు గురువారం హైదరాబాద్ లో హౌసింగ్ డిపార్ట్మెంట్ చీఫ్ ఇంజనీర్ చైతన్యను కలిసి, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సాంకేతిక సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.సాంకేతిక కారణాల వల్ల ఇళ్ల మంజూరు, నిర్మాణ



ప్రక్రియలో జాప్యం జరుగుతున్న విషయాన్ని చీఫ్ ఇంజనీర్ చైతన్యకు ఎమ్మెల్యే డా. భూక్యా మురళి నాయక్ వివరించారు.లబ్ధిదారులు ప్రభుత్వ పథకం ద్వారా ఇల్లు నిర్మించుకునేందుకు ఎదురుచూస్తున్న నేపథ్యంలో, సంబంధిత సమస్యలను త్వరితగతిన పరిష్కరించి ప్రక్రియ సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డా. భూక్యా మురళి నాయక్ కోరారు.అర్హులైన లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

# ఎస్జీఎఫ్ నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

*** ఎంఈఓ ఛత్రు నాయక్**

గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి: హుజూర్నగర్ నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జిఎఫ్) ఆధ్వర్యంలో గరిడేపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పిహెచ్ఎస్)లో నిర్వహించనున్నట్లు ఎంఈఓ పానుగోతు ఛత్రు నాయక్ తెలిపారు.ఈ పోటీలు ఈ నెల 18,19 తేదీల్లో రెండు రోజుల పాటు జరగనున్నాయి.18న అండర్ 14,అండర్17 బాలికలకు,19న అండర్14, అండర్17 బాలురకు కబడ్డీ పోటీలు నిర్వహించనున్నారు. పోటీలు ప్రతిరోజూ ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతాయని తెలిపారు.నియోజకవర్గంలోని వివిధ పాఠశాలల నుంచి హాజర య్యే క్రీడాకారులకు అవసరమైన మౌలిక వసతులు,క్రీడా మైదానాన్ని సిద్ధం చేసినట్లు ఎంఈఓ తెలిపారు. విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఇటువంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయన్నారు.

# ఈ నెల 19 న కోదాడ పట్టణంలో భారీ జాబ్ మేళా

*** రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**

భువనగిరి, ప్రజాస్ఫూర్తి: జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ఈనెల 19 న కోదాడ లో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య, భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఇంచార్జి జిల్లా కలెక్టర్ భాస్కర్ రావు,రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి మున్సిపల్ చైర్మన్ శ్రీ వాణి, గ్రంధాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ,జిల్లాలోని పరిశ్రమల శాఖ అధికారులు, వివిధ పరిశ్రమల ప్రతినిధులు, కళాశాల కరస్పాండెంట్స్, జిల్లా విద్యా శాఖ అధికారులతో కలిసి మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగ సమస్య సమాజాన్ని ఎక్కువగా పీడించే సమస్యగా ఉందని , దీన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని నిరుద్యోగ




యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అందరి సహకారంతో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ యువతలో ప్రతిభకు కొదవ లేకపోయినా, సంఘటిత రంగంలోని ఉద్యోగావకాశాలను అందుకునేందుకు సరైన వేదిక లేకపోవడమే ప్రధాన సమస్యగా మారిందన్నారు. ఈ అంతరాన్ని తొలగించేందుకు ప్రభుత్వం వ్యవస్థీకృత కార్యాచరణతో ముందుకు సాగుతోందని చెప్పారు. విద్యావంతులైన యువతలో నిరుద్యోగం సమాజాన్ని వేధిస్తున్న అత్యంత తీవ్రమైన సమస్యల్లో ఒకటని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల యువత పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉందన్నారు. ఇంజినీరింగ్, ఫార్మసీ, పాలిటెక్నిక్, ఐటీఐ, డిగ్రీతోపాటు వివిధ వృత్తి విద్యాకోర్సులు ఉద్యోగ ఖాళీల వివరాలు తెలుసుకోవడం, పేరొందిన సంస్థలను సంప్రదించడం, పదేపదే హైదరాబాద్కు ప్రయాణించడం, ఇంటర్వ్యూలకు హాజరుకావడం గ్రామీణ యువతకు ఆర్థికంగా, సామాజికంగా పెద్ద సవాల్గా మారుతోందన్నారు.రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య మాట్లడుతూ జాబ్ మేళా కు మా జిల్లా నుండి కూడా నిరుద్యోగ యువతి , యువకులను పంపడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ,ఇంచార్జి జిల్లా కలెక్టర్ భాస్కర్ రావు ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఇక్కడ తీర్పులు చెప్పేటోళ్లే ఎక్కువ

టాలీవుడ్‌లో తెలుగు అమ్మాయిలకు ఎదురవుతోన్న వివక్షపై అక్కినేని కోడలు శోభిత ధూళిపాళ రియాక్ట్ అయ్యింది. హైదరాబాద్‌కు చెందిన ఇన్‌ఫ్లూయెన్సర్ అహల్య పెట్టిన సోషల్ పోస్టుకు ఆమె రిప్లై ఇచ్చింది. "అందరిలా కాకుండా వినూత్నంగా ఏదైనా చేయాలని కలలు కనేవారిని విమర్శించే ధోరణి మనవాళ్లలో చాలా ఉంటుంది. నిరుత్సాహపరచడం మనవాళ్లకే అలవాటే. ప్రోత్సహించేవాళ్ల కంటే తీర్పులు చెప్పేవాళ్లే ఎక్కువగా కనిపిస్తారు. ఇక్కడి వాతావరణం నచ్చకే నేను ఇంటికి దూరమయ్యా. 16 ఏళ్లకే ముంబై వెళ్లిపోయా. సక్సెస్ అవుతానో లేదో నమ్మకం లేకపోయినా రిస్క్ తీసుకోవడమే మంచిది అనిపించింది" అని శోభిత అన్నది. దీంతో ఆమె కామెంట్స్ వైరల్ అవుతోన్నాయి. టాలీవుడ్ ఇండస్ట్రీని ఉద్దేశించే శోభిత ఈ కామెంట్లు చేసిందని నెటిజన్లు అంటున్నారు. కాగా ప్రస్తుతం తమిళంలో పా రంజిత్ దర్శకత్వంలో వెట్టువమ్ సినిమా చేస్తోంది ఈ అందగత్తె.



## బోల్డ్ పాత్రలో శృతి

మూడేళ్ల తర్వాత ఓ బోల్డ్ రోల్‌తో తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతుంది శృతి హాసన్. సీతారామం, లక్కీ భాస్కర్ బ్లాక్‌బస్టర్స్ తర్వాత దుల్కర్ సల్మాన్ హీరోగా నటిస్తోన్న ఆకాశంలో ఒక తార మూవీలో కీలక పాత్రలో కనిపించబోతోంది. ఆస్ట్రోనాట్ కావాలని కలలు కనే ఓ పల్లెటూరి యువతి కలను నెరవేర్చే క్రమంలో ఆమెను ప్రాణంగా ప్రేమించిన యువ కుడికి ఎదురయ్యే పరిణామాలతో ఎమోషనల్ లవ్ డ్రామాగా ఈ మూవీ తెరకెక్కుతోంది. నవంబర్ 20 ఈ మూవీ థియేటర్లలోకి తీసుకురాబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఓ కొత్త పోస్టర్‌ను రిలీజ్ చేశారు. పవన్ సాదినేని దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీతో సాత్విక వీరవల్లి హీరోయిన్‌గా టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తోంది.



## షూటింగ్ కంప్లీట్.. పోస్టర్ వైరల్



విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగా నటిస్తున్న రణబాలి షూటింగ్ పూర్తయ్యింది. ఈ విషయాన్ని డైరెక్టర్ రాహుల్ సాంకృత్యాన్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. తన టీమ్ 130 రోజుల కష్టానికి నిదర్శనంగా ఈ మూవీ నిలుస్తుందన్నారు. నూతన వధూవరులుగా విజయ్, రష్మిక కనిపిస్తున్న ఈ పోస్టర్ వైరలవుతోంది. బ్రిటీషర్లను ఎదురించి పోరాడిన రాయలసీమకు చెందిన ఓ యోధుడి కథతో తెరకెక్కుతోన్న ఈ మూవీని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. దసరా కానుకగా అక్టోబర్ 16న ఈ మూవీ థియేటర్లలోకి రాబోతుంది.

## అందగాడంటే అతడే

కియారా అద్వానీ భర్త సిద్ధార్థ్ మల్హోత్రాపై మిల్కీ బ్యూటీ తమన్నా ప్రశంసలు కురిపించింది. వీరిద్దరు జంటగా నటించిన ది వాన్ మూవీ ట్రైలర్ లాంచ్‌లో ఆమె మాట్లాడుతూ పొగడ్తలతో ముంచెత్తింది. "హ్యాండ్‌సమ్ అనే బిరుదుకు అర్హుడు సిద్ధార్థ్. 20 ఏళ్ల కెరీర్‌లో నేను పనిచేసిన హీరోల్లో చాలా అందగాడు. సెట్స్‌లో అతడి మర్యాద, అభిమానం నన్ను ఎంతగానో ఆకట్టుకున్నాయి. స్క్రీన్‌పై చాలా డాషింగ్‌గా, రెబెల్ అటిట్యూడ్‌తో కనిపిస్తారు. కానీ రియల్‌లైఫ్‌లో మాత్రం సెన్సిటివ్ పర్సన్. ఎవరిని ఇబ్బంది పెట్టడు. అతడితో పనిచేసిన జ్ఞాపకాలను ఎప్పటికీ మర్చిపోలేను" అని అన్నది. ఈ మూవీకి పంచాయత్ వెబ్‌సిరీస్ ఫేమ్ దీపక్ కుమార్ మిశ్రా దర్శకత్వం వహించాడు. ఎక్తా కపూర్‌తో కలిసి టీవీఎఫ్ సంస్థ ఈ సినిమాను నిర్మించింది.



## ఫస్ట్ టైమ్ చిరుకి జోడీగా

మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటిస్తున్న కాక మూవీపై ఓ ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఇందులో సీనియర్ హీరోయిన్ స్నేహ కీలక పాత్రలో నటించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇందులో చిరంజీవి భార్యగా స్నేహ కనిపించబోతున్నట్లు సమాచారం. చిరుతో నటించాలన్న ఆమె కోరిక ఎట్టకేలకు తీరబోతోందట. వినయవిధేయరామ మూవీలో రామ్‌చరణ్ వదినగా కనిపించిన స్నేహ దాదాపు ఏడేళ్ల తర్వాత మళ్లీ మెగాస్టార్ మూవీతో రీఎంట్రీ ఇవ్వబోతుండటం ఆసక్తికరంగా మారింది. ఈ మూవీలో నివేథా పేతురాజ్, అనస్వర రాజన్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్ ఈ సినిమాను నిర్మిస్తోండగా సంక్రాంతికి కానుకగా జనవరి 13న థియేటర్లలోకి తీసుకురాబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు.





Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.